మా కలం.. మీ వజ్రాయుధం..

APTEL 2022 / 16169

# టుడే పల్లె సాక్షి

తెలుగు దిన పత్రిక

pallesakshi2022@gmail.com

youtub : pallesakshi news

PUBLISHED FROM : AMARAVATHI, VIJAYAWADA, HYD, KURNOOL, NANDYALA, KADAPA, ANANTAPUR, CHITOOR, ALL DISTRICTS IN ANDHRA PRADESH & TELANGANA

| కర్నూలు : ఎడిటర్ : ఐ.లింగమూర్తి | సంపుటి : 3 సంచిక : 182 | పేజీలు : 8 | వెల రూ.4/- | email : pallesakshi2022@gmail.com | గురువారం 21-11-2024 |
|---|---|---|---|---|---|


## కడప స్టీల్‌ప్లాంట్ కోసం ఎంపీ అవినాష్

# ఏం చేశారు?

- ప్రజలు ఇలాంటి నాయకులను ఎన్నుకునే ముందు ఆలోచించుకోవాలి
- గత ఐదేళ్లలో స్టీల్‌ప్లాంట్ కోసం జగన్ చేసిందేమీ లేదు..
- కేవలం టెంకాయలు కొట్టే ఫ్యాక్టరీగానే గత పాలకులు తయారు చేశారు
- మీడియా ఎదుట షర్మిల టెంకాయలు కొట్టి నిరసన..
- కడప స్టీల్‌ప్లాంట్ శంకుస్థాపనలకే పరిమితమైంది...
- చెల్లి పెళ్లి చేయాలి మళ్లీ మళ్లీ అన్నట్లుగా తయారైంది

- పేద ప్రజల కోసం, కడప ప్రాంత అభివృద్ధి కోసం వైఎస్సార్ చిత్తశుద్ధితో దీన్ని తీసుకొచ్చారు
- వైఎస్సార్ చనిపోయిన తర్వాత వచ్చిన నాయకులందరూ స్టీల్ ప్లాంట్ ఊసే లేకుండా చేశారు
- సెయిల్ ద్వారానే ప్లాంట్ నిర్మించాలని విభజన హామీల్లో ఉంది
- 2014లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉంటే నిర్మాణం జరిగి ఉండేది
- ప్రత్యేక హోదాతో పాటు మిగిలిన హామీలను సైతం ఆ పార్టీ తుంగలో తొక్కింది : షర్మిల

**కడప :** పదేళ్లు స్థానిక ఎంపీగా ఉన్న అవినాష్‌రెడ్డి.. కడప స్టీల్‌ప్లాంట్ కోసం ఏం చేశారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ప్రజలు ఇలాంటి నాయకులను ఎన్నుకునే ముందు ఆలోచించుకోవాలని వ్యాఖ్యానించారు. కడపలో నిర్వహించిన మీడియా సమావేశంలో షర్మిల మాట్లాడారు. గత ఐదేళ్లలో స్టీల్‌ప్లాంట్ కోసం జగన్ చేసిందేమీ లేదన్నారు. కేవలం టెంకాయలు కొట్టే ఫ్యాక్టరీగానే గత పాలకులు తయారు చేశారన్నారు. మీడియా ఎదుట షర్మిల టెంకాయలు కొట్టి నిరసన తెలిపారు. "కడప స్టీల్‌ప్లాంట్ శంకుస్థాపనలకే పరిమితమైంది. చెల్లి పెళ్లి చేయాలి మళ్లీ మళ్లీ అన్నట్లుగా తయారైంది. పేద ప్రజల కోసం, కడప ప్రాంత అభివృద్ధి

కోసం వైఎస్సార్ చిత్తశుద్ధితో దీన్ని తీసుకొచ్చారు. 10వేల ఎకరాల్లో రూ.20వేల కోట్ల

..2వ పేజీలో

# సంపూర్ణ అభివృద్ధి దిశగా ఏపీ..

## తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా ఉండటానికి సీఎం చంద్రబాబు ముఖ్య కారణం

- అక్రమ కేసులతో జైలులో పెట్టి చంద్రబాబును ఇబ్బంది పెట్టారు..
- గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేసింది..
- అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని వైకాపా ప్రభుత్వం వెనక్కి తీసుకెళ్లింది
- వాళ్ల వరుస దోపిడీలు, అరాచకాలను చూసే ప్రజలు మనకు మద్దతు పలికారు
- రాష్ట్ర భవిష్యత్తు పట్ల విశ్వాసాన్ని తీసుకొచ్చిన చంద్రబాబుకు ధన్యవాదాలు
- 150 రోజుల కూటమి ప్రభుత్వ పాలనతో సంతృప్తి చెందాం..
- ఏపీ సంపూర్ణ అభివృద్ధి దిశగా వెళ్తుందని మనస్ఫూర్తిగా విశ్వసిస్తున్నా..
- ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**అమరావతి :** తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా ఉండటానికి సీఎం చంద్రబాబు ముఖ్య కారణమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. శాసనసభ సమావేశాల్లో ఆయన మాట్లాడారు."అక్రమ కేసులతో జైలులో పెట్టి చంద్రబాబును ఇబ్బంది పెట్టారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేసింది. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని వైకాపా ప్రభుత్వం వెనక్కి తీసుకెళ్లింది. వాళ్ల వరుస దోపిడీలు, అరాచకాలను చూసే ప్రజలు మనకు మద్దతు పలికారు. రాష్ట్ర భవిష్యత్తు పట్ల విశ్వాసాన్ని తీసుకొచ్చిన చంద్రబాబుకు ధన్యవాదాలు. 150 రోజుల కూటమి ప్రభుత్వ పాలనతో సంతృప్తి చెందాం. ఏపీ సంపూర్ణ అభివృద్ధి దిశగా వెళ్తుందని మనస్ఫూర్తిగా విశ్వసిస్తున్నా" అని పవన్ కల్యాణ్ తెలిపారు.

## ప్రజలనే కాదు.. వేములవాడ రాజన్ననూ.... కేసీఆర్ మోసం చేశారు: సీఎం రేవంత్

ప్రజలనే కాదు.. వేములవాడ రాజన్ననూ కేసీఆర్ మోసం చేశారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు.

..2వ పేజీలో

# టూరిజం పాలసీకి ఆమోదం..

- ఏపీ కేబినెట్ నిర్ణయాలివే..
- పర్యాటక ప్రాజెక్టులకు పరిశ్రమ హోదా కల్పించే ప్రతిపాదనపై చర్చించి ఆమోదించింది
- జ్యుడిషియల్ ప్రివ్యూ రద్దు బిల్లుకు మంత్రివర్గం ఆమోదం
- ఏపీ ఇన్‌ఫ్రా ట్రాన్స్‌పరెన్సీ యాక్ట్ 2019 రిపీట్ చేయాలి
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో స్థానిక సంస్థల్లో ఛైర్మన్లపై అవిశ్వాసం పెట్టే అంశంపై
- చట్ట సవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం.. 2024- 25 కొత్త క్రీడా పాలసీకి క్యాబినెట్లో ఆమోదం
- ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 కోసం గృహ నిర్మాణ శాఖ చేసుకోనున్న ఒప్పందానికి క్యాబినెట్ ఆమోదం
- ఏపీ టవర్స్ లిమిటెడ్‌ను ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్‌లో విలీనం చేసేందుకు క్యాబినెట్ ఆమోదం
- ఏపీ టవర్స్ లిమిటెడ్‌కు చెందిన మూలధనం, ఆస్తులు, అప్పులు బదలాయిస్తూ ప్రతిపాదన

2 లో

**అమరావతి :** సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన ఏపీ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఏపీ టూరిజం పాలసీకి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. పర్యాటక ప్రాజెక్టులకు పరిశ్రమ హోదా కల్పించే ప్రతిపాదనపై చర్చించి ఆమోదించింది. జ్యుడిషియల్ ప్రివ్యూ రద్దు బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఏపీ ఇన్‌ఫ్రా ట్రాన్స్‌పరెన్సీ యాక్ట్ 2019 రిపీట్ చేయాలని ప్రతిపాదించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో స్థానిక సంస్థల్లో ఛైర్మన్లపై అవిశ్వాసం పెట్టే

# ఒక్కో ఇటుకా పేరుస్తూ... ముందుకెళ్తున్నాం..!!

## గతంలో ఎన్నడూ లేనివిధంగా 2024 ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు

- 150 రోజుల్లో తమ ప్రభుత్వం చేపట్టిన పనులను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత తనపై ఉంది
- వైకాపా పాలనలో జరిగిన అక్రమాలపై ఎంత తవ్వితే అంత భయంకరమైన విషయాలు వెలుగులోకి..
- నాలుగు దశాబ్దాలుగా ప్రజలు నన్ను ఆదరించారు.. వారికి జీవితాంతం రుణపడి ఉంటాను..
- ప్రజల కోసం నిరంతరం అధ్యయనం చేస్తూ నిత్య విద్యార్థిలా నేర్చుకున్నాను...
- ఆ సమయంలో తీవ్ర ఆవేదన కలిగింది. వేధింపులకు గురిచేసి చివరికి జైలుకు పంపించారు
- నేను ఏ తప్పూ చేయలేదు.. చేయను. అనుక్షణం ప్రజల కోసమే పనిచేస్తా...
- చాలా అరుదైన సంఘటనలు నా జీవితంలో చూశాను..
- 53 రోజులు జైల్లో ఉన్నప్పుడు ప్రపంచదేశాల్లోని తెలుగువారు రోడ్డు పైకి వచ్చి పోరాడారు
- ప్రజలు ఇచ్చిన స్థానాన్ని ఎవరు చెరపాలన్నా చెరగదు. నాలుగోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టాను
- ఇది అరుదైన అనుభవం... నాపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించారు..
- ఈ రాష్ట్రాన్ని బాగు చేయగలమనే నమ్మకముందా? అని కొందరు అడిగారు. నేను పారిపోను..
- అది చేసి తీరతానని ముందుకొచ్చాను.. 21 మంది ఎంపీలతో దిల్లీలో మన పరపతి పెరిగింది..
- రాత్రికి రాత్రే ఏదీ సాధ్యం కాదు. ఈ విషయాన్ని ఎమ్మెల్యేలు ప్రజలకు తెలియజేయాలి..
- అంకితభావంతో పనిచేస్తూ రాజీ లేకుండా ముందుకెళ్తాం..
- గత ప్రభుత్వ హయాంలో పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారు
- ఆడబిడ్డల జోలికొస్తే ఖబడ్దార్.. ఊరుకునేది లేదు..ఆడబిడ్డల జోలికొస్తే ఖబడ్దార్..
- డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పెద్దఎత్తున ర్యాలీ చేపడతాం..: ఏపీ సీఎం చంద్రబాబునాయుడు

**అమరావతి:** గతంలో ఎన్నడూ లేనివిధంగా 2024 ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారని సీఎం చంద్రబాబు అన్నారు. 150 రోజుల్లో తమ ప్రభుత్వం చేపట్టిన పనులను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత తనపై ఉందని చెప్పారు. వైకాపా పాలనలో జరిగిన అక్రమాలపై ఎంత తవ్వితే అంత భయంకరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. ఒక్కో ఇటుకా పేరుస్తూ ముందుకెళ్తున్నామని చెప్పారు. శాసనసభలో సీఎం మాట్లాడారు. "నాలుగు దశాబ్దాలుగా ప్రజలు నన్ను ఆదరించారు. వారికి జీవితాంతం రుణపడి ఉంటాను. ప్రజల కోసం నిరంతరం అధ్యయనం చేస్తూ నిత్య విద్యార్థిలా నేర్చుకున్నాను. ఎన్నో కష్టాలు చూశా.. అవమానాలు ఎదుర్కొన్నా. 24 క్లైమోర్‌మైన్స్‌తో దాడి చేస్తే వేంకటేశ్వరస్వామి పునర్జన్మ ప్రసాదించి ప్రాణభిక్ష పెట్టారు. ఈ సభలోనే నా కుటుంబసభ్యులను అవనమానపరిచేలా మాట్లాడారు. ఆ సమయంలో తీవ్ర ఆవేదన కలిగింది. వేధింపులకు గురిచేసి చివరికి జైలుకు పంపించారు. నేను ఏ తప్పూ చేయలేదు.. చేయను. అనుక్షణం ప్రజల కోసమే పనిచేస్తా. అలాంటి ఇబ్బందులు పెట్టినప్పుడు ఇంకా మనోధైర్యంతో ముందుకెళ్లాను. చాలా అరుదైన సంఘటనలు నా జీవితంలో చూశాను. 53 రోజులు జైల్లో ఉన్నప్పుడు ప్రపంచదేశాల్లోని తెలుగువారు రోడ్డు పైకి వచ్చి పోరాడారు. ప్రజలు ఇచ్చిన స్థానాన్ని ఎవరు చెరపాలన్నా చెరగదు. నాలుగోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టాను. ఇది అరుదైన అనుభవం. నాపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించారు. అధికారం, సీఎం కుర్చీ, కేంద్ర రాజకీయాలు కూడా కొత్త కాదు. ప్రాంతీయ పార్టీగా తెదేపా కేంద్రంలో ఎన్నోసార్లు కీలకపాత్ర పోషించింది. విధ్వంసమైన వ్యవస్థలు, గాడితప్పిన యంత్రాంగం, గత ప్రభుత్వ అప్పులు, తప్పులు ఈ ప్రభుత్వానికి సవాలుగా మారాయి. ఈ రాష్ట్రాన్ని బాగు చేయగలమనే నమ్మకముందా? అని కొందరు అడిగారు. నేను పారిపోను.. అధికారం ఉన్నా, లేకున్నా ప్రజల కోసమే పనిచేశా. ఇప్పుడు కూడా అలాంటి సవాల్‌ను స్వీకరించి మళ్లీ ప్రజలను నిలబెడతానని చెప్పాను. అది చేసి తీరతానని ముందుకొచ్చాను. 21 మంది ఎంపీలతో దిల్లీలో మన పరపతి పెరిగింది. ఒక్కో ఇటుకా పేరుస్తూ ముందుకెళ్తున్నాం. రాత్రికి రాత్రే ఏదీ సాధ్యం కాదు. ఈ విషయాన్ని ఎమ్మెల్యేలు ప్రజలకు తెలియజేయాలి. అంకితభావంతో పనిచేస్తూ రాజీ లేకుండా

> గతంలో ఎన్నడూ లేనివిధంగా 2024 ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారని సీఎం చంద్రబాబు అన్నారు. 150 రోజుల్లో తమ ప్రభుత్వం చేపట్టిన పనులను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత తనపై ఉందని చెప్పారు.



ముందుకెళ్తాం. వైకాపా ప్రభుత్వం శాంతిభద్రతలను గాలికొదిలేసిందని సీఎం చంద్రబాబు విమర్శించారు. శాసనసభ సమావేశాల్లో ఆయన ప్రసంగించారు. "గత ప్రభుత్వ హయాంలో పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారు. రాజకీయ నాయకులను నిర్వీర్యం చేయాలనే ప్రయత్నం చేశారు. ఆడబిడ్డల జోలికొస్తే ఖబడ్దార్.. ఊరుకునేది లేదు. కఠిన చర్యలు తీసుకుంటాం. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పెద్దఎత్తున ర్యాలీ చేపడతాం. పిల్లలకు కూడా అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఎవరైనా భూకబ్జాలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నా" అని చంద్రబాబు చెప్పారు.

# కడప స్టీల్‌ప్లాంట్ కోసం ఎంపీ అవినాష్ ఏం చేశారు?

**(మొదటిపేజీ తరువాయి)** పెట్టుబడితో 20 మిలియన్ల టన్నుల సామర్థ్యంతో స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలన్నది ఆయన ఆశయం. దీని ద్వారా 25వేల మందికి ప్రత్యక్షంగా, లక్ష మందికి పరోక్షంగా ఉద్యోగాలు కల్పించేందుకు అవకాశముంది. వైఎస్సార్ చనిపోయిన తర్వాత వచ్చిన నాయకులందరూ స్టీల్ ప్లాంట్ ఊసే లేకుండా చేశారు. సెయిల్ ద్వారానే ప్లాంట్ నిర్మించాలని విభజన హామీల్లో ఉంది. 2014లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉంటే నిర్మాణం జరిగి ఉండేది. ఏపీ పట్ల భాజపాకు చిన్నచూపు ఉంది. ప్రత్యేక హోదాతో పాటు మిగిలిన హామీలను సైతం ఆ పార్టీ తుంగలో తొక్కింది. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ కూడా స్టీల్ ప్లాంట్ నిర్మాణాన్ని విస్మరించారు. మూడేళ్లలో నిర్మాణం చేపట్టి తన చిత్తశుద్ధిని

నిరూపించుకుంటానని జగన్ నాడు ఆస్కార్ డైలాగులు చెప్పారు. అధికారం, ప్రాంతాలు, కంపెనీలు మారుతున్నా స్టీల్ ప్లాంట్ నిర్మాణం మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉంది. పదేళ్లు ఎంపీగా ఉన్న వైఎస్ అవినాష్ రెడ్డి కడప స్టీల్ ప్లాంట్ కోసం పార్లమెంటులో ఏం చేశారో సమాధానం చెప్పాలి. ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు అసెంబ్లీకి వెళ్లని జగన్‌కు ఎమ్మెల్యే పదవి ఎందుకో?ప్రతిపక్ష హోదాకు అవసరమైన ఎమ్మెల్యేలని గెలిపించుకోలేని ఆయన.. ప్రతిపక్ష హోదా కావాలని అడగటం సిగ్గుచేటు. కడప ప్రాంత అభివృద్ధికి స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టకపోతే కాంగ్రెస్ పార్టీ ఉద్యమబాట పడుతుంది. అవసరమైతే నిరవధిక నిరాహార దీక్షకూ సిద్ధం" అని షర్మిల అన్నారు.

# టూరిజం పాలసీకి ఆమోదం..

**(మొదటిపేజీ తరువాయి)** అంశంపై చట్ట సవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అవిశ్వాసం పెట్టే గడువును నాలుగేళ్ల నుంచి రెండేళ్లకి కుదిస్తూ చట్ట సవరణ చేశారు. 2024- 25 కొత్త క్రీడా పాలసీకి క్యాబినెట్లో ఆమోదం లభించింది. డ్రగ్స్ నియంత్రణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ పేరును ఈగల్‌గా (ఎలైట్ యాంటీ నార్కటిక్ గ్రూప్‌గా) మారుస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 కోసం గృహ నిర్మాణ శాఖ చేసుకోనున్న ఒప్పందానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ టవర్స్ లిమిటెడ్‌ను ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్‌లో విలీనం చేసేందుకు క్యాబినెట్ ఆమోదం లభించింది. ఏపీ టవర్స్ లిమిటెడ్‌కు చెందిన మూలధనం, ఆస్తులు, అప్పులు బదలాయిస్తూ ప్రతిపాదన చేశారు.

## మధ్యాహ్న భోజనం వికటించి..
# 25 మంది విద్యార్థులకు అస్వస్థత

**మాగనూరు:** నారాయణపేట్ జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి 25 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. పాఠశాలలో

మధ్యాహ్న భోజనం చేస్తుండగా విద్యార్థులు ఒక్కసారిగా వాంతులు చేసుకొని అస్వస్థతకు గురయ్యారు. ఇది గమనించిన పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులను స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లారు. వారిలో కొంత మందికి ప్రాథమిక చికిత్స అందించి వారి ఇళ్లకు పంపించారు. 9 మంది విద్యార్థులను మెరుగైన చికిత్స కోసం మక్తల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వీరిలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మరికొంత మందికి పాఠశాల వద్దే వైద్యుడి సమక్షంలో చికిత్స అందిస్తున్నారు. విషయం తెలిసిన తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన జరిగిన తీరుపై పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## కార్తీక మాసం వేళ మల్లన్నకు పెరిగిన
# హుండీ ఆదాయం..

**భారీగా విదేశీ కరెన్సీ..**

**అష్టాదశ శక్తి పీఠాల్లో, ద్వాదశ జ్యోతిర్లింగాలలో ప్రముఖ క్షేత్రం శ్రీశైలం. శ్రీ గిరిపై భ్రమరాంబ మల్లికార్జున స్వామిలుగా ఆది దంపతులు కొలువై భక్తులతో పూజలను అందుకుంటున్నారు. కార్తీక మాసం సందర్భంగా భక్తులు మల్లన్న ఆలయానికి పోటెత్తారు. అదే సమయంలో ఆలయ హుండీకి వివిధ దేశాల కరెన్సీలు వెల్లువెత్తయి. వాటితో పాటు దేశీయ కరెన్సీ కూడా పెద్ద ఎత్తున రావడంతో మల్లన్న ఆదాయం పెరిగింది**

ఆంధ్రప్రదేశ్ నంద్యాల జిల్లాలోని శ్రీశైలం మల్లన్న ఆలయంలో ఉభయ ఆలయాల హుండీ లెక్కింపు నిర్వహించారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్ల ఉభయ ఆలయాలు, పరివార దేవాలయాల హుండీ లెక్కింపు నిర్వహించారు. చంద్రవతి కళ్యాణ మండపంలో పకడ్బందీగా ఈ లెక్కింపు నిర్వహించగా శ్రీశైలం మల్లన్న దేవస్థానానికి 4 కోట్ల 14 లక్షల 15 వేల 623 రూపాయల నగదు భక్తుల కానుకల ద్వారా లభించిందని దేవస్థానం అధికారులు తెలిపారు ఈ ఆదాయాన్ని గత 26 రోజులలో శ్రీ స్వామి అమ్మవార్లకు భక్తులు నగదును కానుకల రూపంలో సమర్పించినట్లు వెల్లడించారు. ఈ హుండి లెక్కింపులో నగదుతో పాటు 322 గ్రాముల 300 మిల్లి గ్రాములు బంగారం అదే విధంగా 8 కేజీల 500 గ్రాములు వెండి కానుకలుగా లభించాయని చెప్పారు. నగదు బంగారుతో పాటు యుఎస్ఏ డాలర్లు 739, యూఏఈ దిర్హమ్సు 50, ఈరోస్ 20, ఆస్ట్రేలియా డాలర్లు 135, కెనడా డాలర్లు 100, సింగపూర్ డాలర్లు 205, కత్తారు రియాల్స్ ఓమన్ రియాల్స్ 2, ఓమన్ బైసా 600, మలేషియారింగిట్స్ 2, బహ్రెన్ దినార్ 1, ఘనా సీడిస్ 200, ఉగాండ షిల్లింగ్సు 1000, జపాన్ యన్స్ 116, మెక్సికో పిసో 1020 మొదలైన వివిధ దేశాల విదేశీ కరెన్సీ ఈ హుండీ లెక్కింపులో లభించాయి. పటిష్టమైన నిఘా నేత్రాల మధ్య హుండీ లెక్కింపు జరగగా లెక్కింపులో దేవస్థానం అన్ని విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.

## ప్రజలనే కాదు.. వేములవాడ రాజన్ననూ....
# కేసీఆర్ మోసం చేశారు: సీఎం రేవంత్

**ప్రజలనే కాదు.. వేములవాడ రాజన్ననూ కేసీఆర్ మోసం చేశారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు.**

**వేములవాడ:** ప్రజలనే కాదు.. వేములవాడ రాజన్ననూ కేసీఆర్ మోసం చేశారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్‌ను గద్దె దించాలని సిరిసిల్ల పాదయాత్రలో నిర్ణయించుకున్నానని తెలిపారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా వేములవాడ గుడిచెరువులో ఏర్పాటు చేసిన బహిరంగసభలో సీఎం మాట్లాడారు. మిడ్‌మానేరు నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో వాయిదా పడుతూ వస్తున్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. ఈ నెల 30న మరోసారి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇక్కడికి వచ్చి ప్రాజెక్టులపై సమీక్షిస్తారని సీఎం చెప్పారు. "దేశానికి ప్రధానిని అందించిన గడ్డ కరీంనగర్. పరిపాలన ఎలా ఉంటుందో దేశానికి చూపిన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు. తెలంగాణ ఇస్తామని సోనియాగాంధీ ఇక్కడి నుంచే ప్రకటన చేశారు. తెలంగాణ బిల్లును ఆమోదింపజేయడంలో కరీంనగర్ బిడ్డ, జైపాల్‌రెడ్డి కీలక పాత్ర పోషించారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఎంత దూరమైనా వెళ్తుంది. పొన్నం ప్రభాకర్‌ను ఎంపీగా గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రం సాధించారు. బండి సంజయ్‌ను రెండు సార్లు పార్లమెంట్‌కు పంపిస్తే కేంద్ర మంత్రి అయ్యారు కానీ, కరీంనగర్ జిల్లాకు కేంద్రం నుంచి చిల్లి గవ్వ అయినా తెచ్చారా? కరీంనగర్ అభివృద్ధి కోసం ఎప్పుడైనా పార్లమెంట్‌లో మాట్లాడారా?అంతకు ముందు 3 సార్లు భారాస ఎంపీలను గెలిపిస్తే వాళ్లు కూడా కరీంనగర్‌కు చేసిందేమీ లేదు.

**50వేల ఉద్యోగాలకు ఒక్కటి తగ్గినా క్షమాపణ చెబుతా..** స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలోని ఏ రాష్ట్రం కూడా అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే 50వేల ఉద్యోగాలు ఇవ్వలేదు. 50వేల ఉద్యోగాలకు ఒక్కటి తగ్గినా ఎల్బీ స్టేడియం వేదికగా క్షమాపణ చెబుతా. రూ.11వేల కోట్ల రుణమాఫీకి కేసీఆర్ ఐదేళ్లు తీసుకున్నారు. 25 రోజుల్లో 23 లక్షల కుటుంబాలకు రూ.18వేల కోట్ల రుణమాఫీ చేశాం. రుణమాఫీని అభినందించాల్సింది పోయి విమర్శిస్తారా? మీరు చేసిన రుణమాఫీ.. మేము చేసిన రుణమాఫీ వివరాలు బయటకు తీసి చర్చకు పెడదాం. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రుణమాఫీ లెక్కలు తీసి చూపిస్తాం. పదేళ్లలో మీరు చేయలేని పని మేం చేస్తుంటే మీకు నొప్పి ఎందుకు? మీ నొప్పికి మా కార్యకర్తల దగ్గర మందు ఉంది.. త్వరలోనే పెడతారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ సంగతి తేలుస్తాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే భారాస నేతలు తట్టుకోలేకపోతున్నారు. ఈ ఏడాది తెలంగాణలో కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండించారు.. అది మా గొప్పతనం కాదా? రూ.1.83 లక్షల కోట్లు ప్రజాధనాన్ని ప్రాజెక్టుల కోసం కేసీఆర్ ఖర్చు పెట్టారు. రంగనాయకసాగర్ వద్ద హరీశ్‌రావు ఫామ్‌హౌస్ కట్టుకున్నారు. భూ సేకరణ కోసం తీసుకున్న భూమిని హరీశ్‌రావు పేరు మీదకు రాయించుకున్నారు. భూ బదలాయింపులపై హరీశ్‌రావు లెక్క చెప్పాలి.. అన్ని లెక్కలు తీయిస్తున్నాం. కొండపోచమ్మ నుంచి కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు కాల్వ ద్వారా నేరుగా నీళ్లు వెళ్తున్నాయి. ప్రజలు అధికారం ఇస్తే ఇదేనా మీరు చేసింది? డ్రగ్స్ తీసుకున్న వారు ఇంట్లో దొరికితే కేసు పెట్టకూడదా? బావ తాగి తందనాలు ఆడితే.. కేటీఆర్ ఎలా సమర్థిస్తారు? విదేశీ మద్యంతో దొరికితే కేసు పెట్టకూడదా? చట్టం అందరికీ సమానమే కేటీఆర్. కేటీఆర్ ఉరుకులాటలు గమనిస్తూనే ఉన్నా.. ఎంత దూరం ఉరుకుతారో నేనూ చూస్తా. భూ సేకరణపై కుట్ర చేసినందుకు కేటీఆర్ ఊచలు లెక్కపెడతారు. నా నియోజకవర్గంపై కేసీఆర్‌కు ఎందుకంత కక్ష? నేనేమీ లక్ష ఎకరాలు సేకరించలేదు. సేకరిస్తానన్నది 4 గ్రామాల్లో 1100 ఎకరాలు.

**కేసీఆర్.. ఒక్కసారి అసెంబ్లీకి రా.. సామి**

పరిశ్రమలు వస్తే మా పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని భూ సేకరణ చేస్తున్నాం. భూసేకరణకు అధికారులు వస్తే దాడి చేస్తారా? భూ సేకరణ చేయడం కేసీఆర్‌కు ఇష్టం లేదా? పరిశ్రమలు తెచ్చి మన పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకూడదా? భారాస అధికారంలో ఉన్నప్పుడు భూములు సేకరించలేదా? అభివృద్ధి జరగాలంటే భూ సేకరణ జరగాల్సిందే. అభివృద్ధి కోసం ఎవరో ఒకరు భూమి కోల్పోవాల్సిందే. భూమి కోల్పోతున్న వారికి మూడు రెట్లు పరిహారం ఇవ్వాలని నిర్ణయించాం. చివరిగా చంద్రశేఖర్‌రావుకి ఒకటే చెబుతున్నా.. అసెంబ్లీకి రా.. సామి. 80వేల పుస్తకాలు ఏం చదివిన వో మాట్లాడుదాం. ఒక్కసారి రా.. సామి.. వస్తే రోజంతా చర్చ చేద్దాం. అన్ని లెక్కలు తేలుద్దాం" అని సీఎం అన్నారు.

# అప్పులపై తప్పుడు లెక్కలు..

**తప్పుడు ప్రచారం చేయడం ధర్మమేనా? - వైఎస్ జగన్**

**వైసీపీ హయాంలో ఆరోగ్యశ్రీలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని, ఆరోగ్యశ్రీ చికిత్సలు పరిమితి 25 లక్షల రూపాయలకు పెంచామన్నారు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి.**

నాలుగు నెలల్లో ఆర్థిక సంవత్సరం ముగుస్తుందనగా బడ్జెట్ ప్రవేశపెట్టారని, అసలు లెక్కలు బయటపెట్టాల్సి వస్తుందనే ఆలస్యంగా పెట్టారని ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మండిపడ్డారు. చంద్రబాబు సర్కార్‌పై వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కూటమి సర్కార్ అబద్ధాల మీద అబద్ధాలు చెబుతున్నారని విరుచుకుపడ్డారు. ముఖ్యంగా బడ్జెట్ చూస్తే బాబు ఆర్గనైజ్డ్ క్రైమ్ తెలుస్తున్నట్లు కనిపిస్తోందని, హామీలు ఎగొట్టడానికి బాబు అబద్ధాలకు రెక్కలు కట్టారంటూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. చంద్రబాబు అన్నీ వక్రీకరించి అబద్ధాలు చెబుతున్నారన్నారు. బాబు హయాంలో కన్నా వైఎస్సార్‌సీపీ హయాంలో తలసరి ఆదాయం పెరిగిందని జగన్ స్పష్టం చేశారు. జాతీయ సగటు కన్నా ఏపీ సగటు వృద్ధి రేటు ఎక్కువగా ఉందని తెలిపారు. లేని అప్పులు ఉన్నట్టుగా అబద్ధాలకు రెక్కలు కట్టి తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. అసెంబ్లీ సాక్షిగా చెప్పే మాటలకు పొంతన ఉండటం లేదన్న జగన్, వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉండగా లక్షా 30వేలు ఉద్యోగాలు ఇచ్చామని, ఆర్టీసీలో 50 వేల ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి, ఆర్టీసీ కార్మికుల్లో వెలుగులు నింపామన్నారు. 2.66 లక్షల వలంటీర్ల నియామకాలు చేశామన్న జగన్, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క ఉద్యోగమైనా ఇచ్చారా? అని జగన్ ప్రశ్నించారు.

వైసీపీ హయాంలో ఆరోగ్యశ్రీలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని, ఆరోగ్యశ్రీ చికిత్సలు పరిమితి 25 లక్షల రూపాయలకు పెంచామన్నారు. గత 4 నెలల నుంచి జీతాలు అందడం లేదని 108 ఉద్యోగాలు ధర్నాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆరు నెలల నుంచి కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్ పెట్టారని విమర్శించారు. కూటమి ప్రభుత్వ పాలనలో ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారని వైఎస్ జగన్ నిప్పులు చెరిగారు. అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు అబద్ధాలు కొనసాగుతున్నాయన్న జగన్, 2019లో చంద్రబాబు దిగిపోయేనాటికి 2లక్షల 57వేల కోట్ల అప్పులు, 2019నాటికి ప్రభుత్వం గ్యారంటీగా ఉన్న అప్పులు 55వేల కోట్లు, మొత్తం కలిపి 3లక్షల 13వేల కోట్ల అప్పులు ఉన్నాయని జగన్ గుర్తు చేశారు. మేం దిగిపోయే నాటికి 4లక్షల 91వేల కోట్ల అప్పులు, ప్రభుత్వ గ్యారంటీ అప్పులు లక్షా 54వేల వేల కోట్లు, మొత్తం కలిపి 6లక్షల 46వేల కోట్ల అప్పులు మాత్రమే ఉన్నాయన్నారు. 2023 -24 కాగ్ రిపోర్ట్ కూడా 6లక్షల 46వేల కోట్ల అప్పులని చెప్పిందని స్పష్టం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు చేసే అప్పులు ప్రభుత్వ ఖాతాల్లోకి రావన్న జగన్, ప్రభుత్వ రంగ సంస్థల అప్పులు కలుపుకున్నా వైసీపీ హయాంలోనే తక్కువ అన్నారు. అందరూ కలిసి అబద్ధాలకు రెక్కలు కడుతున్నారని, అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు వల్లిస్తున్నారని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు హయాంలో ఒక్క నిరుపేదకు కూడా సెంటు స్థలం ఇవ్వలేదని విమర్శించిన జగన్, వైసీపీ హయాంలో 9లక్షల 2వేల ఇళ్లను మేం పూర్తి చేశామన్నారు. ఇంకో 11లక్షల ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో హౌసింగ్ పథకం నిలిచిపోయింది. అంతేకాదు ప్రజలకు అవసరమైన పనులన్నీ స్థంభించిపోయాయని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రతి చోటా మాఫియా మురాలు బయలుదేరాయన్న జగన్, ఇసుక, మద్యం స్కామ్, పేకాట క్లబ్బులు తయారయ్యాయని ఆరోపించారు. హ్యూమన్ ట్రాఫికింగ్ పేరుతో మాపై దుష్ప్రచారం చేశారు. మా హయంలో 34 హ్యూమన్ ట్రాఫికింగ్ కేసులు నమోదయ్యాయని ఈ హోంమంత్రే స్వయంగా చెప్పారని జగన్ తెలిపారు. రాష్ట్రంలో అక్రమ అరెస్టులతో రాజ్యాన్ని నడుపుతున్నారని ఆరోపించిన జగన్, అక్రమ అరెస్టులు, థర్డ్ డిగ్రీ ప్రయోగాలతో భయోత్పాతం సృష్టిస్తున్నారన్నారు. న్యాయ ప్రక్రియను ఆలస్యం చేయడానికి ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయడం లేదన్నారు. సెన్సార్ బోర్డ్ అనుమతితో ఆర్జీవీ సినిమాలు తీసినా కేసులు పెడుతున్నారు. దళిత నేత నందిగం సురేష్‌పై కేసుల మీద కేసులు పెడుతున్నారని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## యాదాద్రి ఆలయ గోపురాలు
# స్వర్ణమయం..

**బంగారు రేకుల అమరిక పనులకు దేవస్థానం శ్రీకారం**

**ప్రపంచ అద్భుత ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయం త్వరలో కొత్త రూపు సంతరించుకోనున్నది. దేవాలయ విమానం గోపురం స్వర్ణమయం కానున్నది. ప్రధాన ఆలయ దివ్య విమాన గోపురానికి బంగారు రేకుల అమరిక పనులకు దేవస్థానం శ్రీకారం చుట్టింది.**

యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచి పోయేలా పునర్నిర్మాణం చేపట్టారు. మహా కుంభ సంప్రోక్షణ తర్వాత సీఎం కేసీఆర్ లక్ష్మీ నరసింహస్వామి దివ్య విమాన గోపురాన్ని 125 కిలోల స్వచ్ఛమైన బంగారంతో తాపడం చేయాలని, అందుకు భక్తులందరిని భాగస్వామ్యం భావించారు. మహా కుంభ సంప్రోక్షణ

తేదీ ప్రకటించిన రోజే మాజీ సీఎం కేసీఆర్ సహా 22 కిలోల బంగారం ఇచ్చే దాతల వివరాలు ప్రకటించారు. యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహస్వామి వారి దివ్య విమాన గోపురాన్ని బంగారు తాపడం కోసం మొదటగా తన కుటుంబం నుంచి కిలో 16 తులాల బంగారం విరాళంగా ప్రకటించారు. కుటుంబంతో కలిసి వచ్చిన కేసీఆర్ కిలో 16 తులాల బంగారాన్ని స్వామివారికి విరాళంగా అందజేశారు. ప్రధాన ఆలయ దివ్య గోపురం స్వర్ణ తాపడానికి మొత్తం 127 కిలోల బంగారు తాపడం కోసం రూ.65 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. స్వర్ణ తాపడానికి ఆశించినట్లుగా దాతల నుంచి స్పందన రాలేదు. దాతల నుంచి విరాళాల ద్వారా పదకొండు కిలోల బంగారం, రూ.20 కోట్ల నగదు సమకూరింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.. ఆలయ అధికారులతో స్వర్ణ తాపడంపై సమీక్షించారు. ఆలయ హుండీల ద్వారా వచ్చిన 1300 కిలోల వెండి, నగల రూపంలో వచ్చిన బంగారాన్ని విమాన గోపురం తయారీకి వినియోగించింది. చెన్నైలోని స్మార్ట్ క్రియేషన్స్ సంస్థకు స్వర్ణ తాపడం పనులను అప్పగించారు. స్వర్ణ తాపడం కూలి పనులకు అవసరమైన ఏడు కోట్ల మొత్తాన్ని దేవస్థానం చెల్లిస్తుంది. దివ్య విమాన గోపురానికి అమర్చే బంగారు రేకులను చెన్నై నుంచి ఆలయానికి తరలించారు. బంగారు రేకులను ప్రధాన ఆలయంలో అర్చకులు, అధికారులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ గోపురానికి బంగారు రేకులు అమర్చే పనులను ప్రారంభించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును
# పంపిణీ చేసిన బండి రమేష్

**కూకట్‌పల్లి :** కూకట్పల్లి నియోజకవర్గంలోని, బాలనగర్ కి చెందిన మేడ చందర్ లబ్ధిదారుడికి 60,000 /- వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కును కూకట్పల్లి

నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ బాలనగర్ కార్యాలయంలో బుధవారం రోజున నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ చేతుల మీదుగా లబ్ధిదారురాలికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఆశా జ్యోతిలా ఉపయోగపడుతుందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, కిట్టు, శివ చౌదరి, అరుణ్, అస్లాం, సుంకన్న, ఆది రెడ్డి, పర్వేజ్, తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన పనులు పూర్తి చేయండి
### ఎమ్మెల్యే కృష్ణారావు

**కూకట్‌పల్లి :** కె.పి.హెచ్.బి కాలనీ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి బ్రాహ్మణ సంఘ భవనం, దోబీఘాట్ ప్రాంతాలను జిహెచ్ఎంసి డిసి వంశీ కుమార్, అధికారులతో కలిసి బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ దోబీ ఘాట్ మరియు బ్రాహ్మణ సంఘ భవనం చుట్టూ నిర్మించే ప్రహరీ గోడ పనులను త్వరగా పూర్తి చేయాలని అదేవిధంగా వాటికి సంబంధించిన గేట్లను ఏర్పాటు చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. ఈ కార్యక్రమంలో ఈ. ఈ శ్రీనివాస్ డిఈ శ్రీదేవి, ఏఈ సాయి ప్రసాద్, రాజేష్ రాయ్, సాయిబాబా చౌదరి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే చట్ట ప్రకారం
# కఠిన చర్యలు తీసుకుంటాం

**బొబ్బిలి :** బొబ్బిలి నియోజకవర్గం, రామభద్ర పురం మండలంలోని, చం దాపురం గ్రామ పరిధిలో, గెడ్డ అంచున గల తుప్ప లలో, 100 లీటర్ల బెల్లం ఊటను బొబ్బిలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చిన్నం నాయుడు మరియు సిబ్బంది కలసి ధ్వంసం చేయడం జరిగింది. అదే విదంగా,ఎవరైనా గ్రామాల్లో బెల్ట్ పాట నిర్వహించిన,గ్రామాల్లో బెల్ట్ షాపుల్లో మద్యం సీసాలు అమ్మిన,వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి ఉక్కు పాదంతో అణిచివేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్‌గా
# రమేష్ నాయిక్..

**గుంతకల్ :** పామిడి మండలం పాల్యం తాండ గ్రామానికి చెందిన లిఅర్ రమేష్ నాయక్‌లి (టిడిపి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు) రాష్ట్ర గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్



డైరెక్టర్ గా ఎంపిక అయ్యారు.పామిడి మండలంలో స్థానిక కూటమి నాయకులు రమేష్ నాయక్ తో కలిసి అంబేద్కర్, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ సీఎం ఎన్టీ రామారావు కి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నామినేటెడ్ పదవికి ఎన్నికైన రమేష్ నాయిక్ కి శాలువా కప్పి పూలమాల వేసి సన్మానించారు . అనంతరం రమేష్ నాయక్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించి, నాపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యతలను అప్పజెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్,ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి ధన్యవాదాలు తెలియజేసారు. గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి అనంతపురం పార్లమెంట్ కార్యదర్శి రాజేష్ నాయక్, బిజెపి జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు రంజిత్ నాయక్, టిడిపి రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర ఎస్టీ కార్యనిర్వాహక కార్యదర్శి రామాంజనేయులు, మండల కన్వీనర్ ముసలి రెడ్డి , బిజెపి మండల అధ్యక్షులు అంజి నాయక్, మాజీ ఎంపీటీసీ సంజీవ , మాజీ సింగిల్ విండో డైరెక్టర్ మల్లికార్జున, లాయర్ సురేష్ నాయక్ ,ఓబులాపురం ఓబులేష్, మల్లేష్ రెడ్డి ,హరి, శ్రీనివాసులు, ఎర్రి స్వామి, మోహన్, గోపాల్ ,బిల్లా, భాస్కర్, అశోక్, సతీష్ ,టిడిపి బీజేపీ జనసేన ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

# లగచర్లలో భాధిత రైతులకు అండగా నిలుస్తాం
### రేపు వామపక్ష నాయకుల లగచర్ల పర్యటన
### అధికారులపై దాడులు చేయడం సరికాదు...సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**సూర్యాపేట జిల్లా :** వికారాబాద్ జిల్లా లగచర్ల లో ఫార్మాకంపెని ఏర్పాటు కోసం నిర్బంధం చేసి రైతుల నుండి భూముల సేకరణ చేయడం సరికాదని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మనేని వీరభద్రం అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సిపిఎం జిల్లా కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి కలిసి ఈ సమావేశంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మనేని వీరభద్రం పాల్గొని మాట్లాడారు. సిఎం రేవంత్ రెడ్డి అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాన్ని తమ పార్టీ వ్యతిరేకిస్తుందని, గురువారం సిపిఐ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమక్రసీ, ప్రజా పంథా, ఇతర వామపక్ష పార్టీలతో కలిసి లగచర్లకు వెళ్లి భాధిత రైతులను పరామర్శ చేస్తామని అన్నారు. రైతుల సమస్యలు తెలుసుకుని ముఖ్యమంత్రి తో మాట్లాడతామని అన్నారు. గతంలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం వద్ద ఫార్మా సిటి ఏర్పాటు కోసం భూసేకరణ చేసినప్పుడు కూడ అక్కడి రైతులు వ్యతిరేకించారని అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం

2013 భూసేకరణ చట్టం అమలు చేయకుండా రైతుల నుండి బలవంతంగా భూసేకరణ చేసిందని ఆయన అన్నారు. గతంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా పనిచేసిన పదేళ్ల కాలంలో చట్టాలను ఉల్లంఘించి భూసేకరణ చేశారని, ఇప్పుడు కెటిఆర్ రైతుల పక్షాన మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్లనే బిఆర్ ఎస్ కు బలం చేకూరుతుందని అన్నారు. లగచర్లలో ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండానే భూసేకరణ నోటిఫికేషన్ ఇచ్చారని, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయలేదని అన్నారు.గిరిజల తండాలకు నాయకులు వెళ్లకుండా ముళ్ల కంచెలు వేసి, పోలీసు బందోబస్తు పెట్టి ఆంక్షలు విధించడం ప్రజాస్వామ్య వ్యవస్థ కు హానికరమని ఆయన అన్నారు. జిల్లా అధికారులపై దాడులు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు... ప్రభుత్వ విధానాలను అధికారులు అమలు చేస్తారని, వారిపై దాడులు చేయడం మంచిపద్ధతి కాదని అన్నారు. మూసి నదిలో ఫార్మా కంపెనిల నుండి వచ్చే విషపదార్థాలు కలుస్తున్నాయని, ఫార్మా కంపెనీల వ్యర్థాలు మూసిలో కలవకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ అహంకార పూరిత, ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఓటేసారని, కాబట్టి కాంగ్రెస్ పార్టీ విధానాలు ప్రజాస్వామ్య బద్ధంగా వుండాలని ఆయన అన్నారు. లౌకికి వాదాన్ని బలోపేతం చేయడానికి, బిజెపి అనుసరించే మతోన్మాద విధానాలపై తమ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన అన్నారు.

## ముగిసిన జాతీయ గ్రంథాలయ
# వారోత్సవాలు
### విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం
### గ్రంథాలయం అధికారి డి శివకుమారి

**కపిలేశ్వరపురం :** డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రం కపిలేశ్వరపురం గ్రామంలో గల శాకా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిని డి. శివకుమారి పర్యవేక్ష

ణలో జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు ఘనంగా ముగిసాయి. ఈనెల 14 నుండి ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా విద్యార్థు లుచే వ్యాసరచన, వక్తృత్వ, జనరల్ నాలెడ్జ్, రంగవల్లి, ప్రసంగాలు, వంటి వివిధ రకాల సృజనాత్మక పోటీలు నిర్వహించారు. ఈ రోజు ముగింపు కార్యక్రమంలో కాంపిటేషన్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ స్మార్ట్ ఫోన్లు కి బానిస అయ్యి మానసిక, ఆరోగ్య రుగ్మతలకు గురవుతున్నారని లైబ్రేరియన్ శివ కుమారి ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుండి పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. తద్వారా ఉన్నత చదువులకు వ్రాసే పోటీ పరీక్షలలో అర్హత సాధించడానికి అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. సర్వారాయ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వంగ శ్రీనివాస్, తెలుగు ఉపాధ్యాయురాలు లలిత కుమారి, సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ ఎస్.సతీష్, వివేకానంద కాన్వెంట్ కరస్పాండెంట్ సిహెచ్ నాగేంద్ర కుమార్, మండల కో ఆప్టెడ్ సభ్యులు కే ఏసురత్నం, అధిక సంఖ్యలో విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయం ఉద్యోగులకు స్కిల్ సెన్సెస్ పై శిక్షణ

**బొబ్బిలి :** బొబ్బిలి మండలంలో,మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు లిస్కిల్ సెన్సస్‌లి పై అందరు పంచాయతీ కార్యదర్శులు మరియు సచివాలయ సిబ్బందికి ట్రైనింగ్

ఇవ్వడం జరిగిం ది. సదరు ట్రైనింగ్ ప్రో గ్రాంలో స్థానిక ఎంపీడీవో పి రవి కుమార్, ఈవోపిఆర్డి అల్లు భాస్కర్ రావు, అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్ డి వి అప్పారావు, ఎంప్లాయి మెంట్ ఆఫీస్ నుండి భవాని తదితరులు హాజరైనారు.అదేవిధంగా టెక్నికల్ పర్సన్ గోపి, జూనియర్ అసిస్టెంట్ మరియు ఎంఓటిలు మహేష్,వెల్ఫేర్ అసిస్టెంట్ (దిబ్బగుడి వలస) మరియు లక్ష్మణ్ నాయుడు (వెల్ఫేర్ అసిస్టెంట్,పారాది) తదితరులు సచివాలయం సిబ్బందికి వివిధ రకాల సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.

## వాకతిప్ప పిహెచ్సికి (NQAS) సర్టిఫికెట్

**కపిలేశ్వరపురం :** డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం వాకతిప్ప గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు నేషనల్ క్వాలిటీ ఎస్యూరెన్స్ స్టాండర్డ్స్ (NQAS) క్రింద క్వాలిటీ సర్టిఫికెట్ లభించింది ఈ నెల 7,8 తేదీలలో సెంట్రల్ గవర్నమెంట్ టీమ్ పిహెచ్ సి లోని ల్యాబ్, స్టాండర్డ్స్, ఆసుపత్రి పరిశుభ్రత, ఓపి, ఐపీ, నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్, లేబర్ రూమ్, తదితర అంశాలను క్షున్నంగా పరిశీలించి వెళ్ళింది. దీనిపై పిహెచ్ సి పనితీరును




రాష్ట్రంలో ఎవ్వరికీ రాని విధంగా అత్యధికంగా నూటికి 95%శాతం తమ హాస్పిటల్ కి లభించిందని ఇందుకు జిల్లా టీమ్ కూడా ప్రశంచిందని పిహెచ్ సి వైద్యధికారులు డాక్టర్ రాకేష్ చౌదరి, డాక్టర్ చంద్రమౌళి లు బుధవారం మీడియాకు తెలిపారు. పిహెచ్ సి కి క్వాలిటీ సర్టిఫికెట్ లభించడంపట్ల హాస్పిటల్ ఉద్యోగులు, సిబ్బందిని పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షనే...
# ఎస్సీ ఎస్టీ ఫోరం యొక్క ధ్యేయం
### రాష్ట్ర అధ్యక్షులు నెరమెట్ల ఎల్లన్న

రాష్ట్రంలో దళిత గిరిజన ప్రజల హక్కులను కాపాడటం కోసం,వారిని అభివృద్ధి పరంగా ముందుకు తీసుకెళ్తూ పాలకులు ఎవరైనా ప్రభుత్వాలు ఏవైనా దళిత గిరిజన ప్రజల అభివృద్ధే

లక్ష్యంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీ నుగ రామాంజనేయులు అధ్యక్షతన నేడు స్థానిక అనంతపురం ఎన్జీవో హోం నందు రాష్ట్ర అధ్యక్షులు నెరమెట్ల ఎల్లన్న జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది, నూతన అనంతరం జిల్లా అధ్యక్షునిగా మారూర్ వంశీకృష్ణను ఎన్నుకోవడం జరిగింది ప్రధాన కార్యదర్శిగా రాకెట్ల హనుమన్న, అధికార ప్రతినిధిగా భీమ లింగ ,ఉపాధ్యక్షుడిగా రామకృష్ణ ,ముష్టురు గౌరవ వర్కింగ్ ప్రెసిడెంట్ జెన్నె వన్నూరు స్వామిని ఎన్నుకోవడం జరిగింది,గౌరవ అధ్యక్షులుగా బళ్లారి ఎర్రిస్వామి,సలహాదారునిగా కాశీ సుబ్బరాయుడు, ట్రెజరర్ గా ప్రభాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా అశ్వత్ నారాయణ గోవిందు, కిరణ్,డేవిడ్ తదితరులు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాకే చిరం జీవి పోలా వీరాంజనేయులు,కాశీ సుబ్బారాయుడు,సాకే ముసలన్న,ఓబులేసు,ఎస్సీ ఎస్టీ సం ఘాల జేఏసీ రవిరాజు,ముచ్చుకోట శివ,డేవిడ్ కిరణ్,వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బెల్టు షాపు పెడితే.. బెల్టు తీస్తా...
### ఏపీ సిఎం చంద్రాబాబు మాస్ వార్నింగ్...ఎవరైనా క్రైమ్ కు పాల్పడితే తాట తీస్తానన్న చంద్రబాబు
### వైసీపీ పాలనలో రాష్ట్రం వెంటిలేటర్ పైకి వెళ్లిందని విమర్శ..రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోందని వ్యాఖ్య

**అమరావతి :** మద్యం అమ్మకాలు పారదర్శకంగా ఉండాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కేవలం వైన్ షాపుల ద్వారా మాత్రమే అమ్మకాలు జరగాలని చెప్పారు. ఎవరైనా బెల్టు షాపులు పెడితే... వారి బెల్టు తీస్తామని మాస్ వార్నింగ్ ఇచ్చారు. బెల్టు షాపులు లేకుండా స్థానిక ఎమ్మెల్యేలు చూసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో ఎవరైనా క్రైమ్ కు పాల్పడితే తాట తీస్తానని హెచ్చరించారు. అమ్మాయిలు, మహిళలపై సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు పెడితే అదే వారికి ఆఖరి రోజు అన్నారు. అసెంబ్లీలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నాలుగు దశాబ్దాలుగా ప్రజలు తనను ఆదరించార ని... ఎక్కువసార్లు ప్రజలు తనను సీఎం చేశారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో తనను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని... జైలుకు కూడా పంపించారని అన్నారు.

అధికారం ఉన్నా, లేకున్నా తాను ప్రజల కోసమే పని చేశానని చెప్పారు. వైసీపీ పాలనలో రాష్ట్రం వెంటిలేటర్ పైకి వెళ్లిందని అన్నారు. కీలక సమయంలో ప్రజలు తమకు ఘన విజయం అందించారని చెప్పారు. కేంద్రం అన్ని విధాలుగా సాయం చేస్తోందని చెప్పారు. రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోం దని అన్నారు. అధికారంలోకి రాగానే పెన్షన్లు రూ. 4 వేలకు పెంచామని చంద్రబాబు చెప్పారు. 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. వైసీపీ పాలనలో రూ. 10 లక్షల కోట్ల అప్పులు చేశారని మండిపడ్డారు. అప్పులను లెక్కలతో సహా అసెంబ్లీలో చూపించామని చెప్పారు. పేదలకు పక్కా ఇళ్లను నిర్మించిన ఘనత టీడీపీకే దక్కుతుందని అన్నారు

### ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు,విద్యార్థులకు

# బహుమతుల ప్రదానం

**కొత్తచెరువు :** స్థానిక గ్రంథాలయయంలో 57 వ.గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ లాజర్ హాజరై డిజిటల్ లైబ్రరీలపై

అవగాహన,స్వీయ పటనపై విద్యార్థులకు అవగాహన నిర్వహించారు అనంతరం వ్యాసరచన, వక్తృత్వ చిత్రలేఖన పోటీలలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో విజయం సాధించింది విద్యార్థులకు బహుమతులు అందజేశారు అనంతరం గ్రంథాలయ అధికారి జయరాం మాట్లాడుతూ వారం రోజులుగా జరుగుతున్న వారోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి హెచ్.యం.విజయబాస్కర్ ఉపాధ్యాయులు రాధాలక్ష్మి, జానకి, అనంతలక్ష్మి, సుకన్య, సిబ్బంది వెంకటరమనప్ప, భాషా విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుకు రక్షణ కవచం

# పంటల బీమా

**పంటల బీమాపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి**
**పంటల బీమా నమోదుకు ఆఖరు తేదీ : డిసెంబర్ 15**
**కరపత్రాలను ముద్రించాలి.. రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించాలి**
**బీమా కంపెనీలు కార్యచరణ ప్రణాళిక తయారు చేసుకోవాలి**
**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

**అనంతపురం :** పంటల బీమా రైతులకు రక్షణ కవచంలా ఉంటుందని, పంటల బీమాపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరంలోని జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో క్రాప్ ఇన్సూరెన్స్ పై జిల్లాస్థాయి పర్యవేక్షణ కమిటీ (డిఎల్ఎంసి) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంటల బీమా పథకం, రబీ : 2024-25, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, పునర్వ్యవస్థీకరించబడిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం (ఆర్.డబ్ల్యు.బి.సి.ఐ.ఎస్) పట్ల రైతులకు క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. పంటల బీమా వల్ల తుఫానులు, కరువు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట దిగుబడి నష్టపోయినా ఆర్థిక సహాయం అందించడం, వాతావరణ అంశాల ఆధారంగా సంభవించిన పంట నష్టాన్ని అంచనావేసి బీమా పరిహారాన్ని చెల్లించడం, ఎంపిక చేసిన పంటలను సాగు చేస్తూ నిర్ణీత సమయంలో ప్రీమియం చెల్లించి నమోదు చేసుకున్న కౌలు రైతులతో సహా రైతులందరూ ఈ బీమా పథకంలో చేరడానికి అర్హులని, ఈ విషయాన్ని రైతులకు తెలియజేయాలన్నారు. ఎంపిక చేసిన పంటలకు బీమా చేసిన మొత్తానికి రైతు 1.5 శాతం చెల్లించాలని, వాణిజ్య, ఉద్యాన పంటలకు 5 శాతం రైతు చెల్లించాలన్నారు. పంటల బీమా నమోదుకు ఆఖరు తేదీ డిసెంబర్ 15 అని, అప్పటిలోగా పంటల బీమా నమోదు చేసుకునేలా చూడాలన్నారు. పంటలకు ఏ రోగం వస్తే ఏం చేయాలి అనేది కరపత్రాలు ముద్రించాలని, రైతులకు పంపిణీ చేయాలన్నారు. రైతు సేవ కేంద్రాల్లో కరపత్రాలను నోటీస్ బోర్డులలో, టీవీలలో ప్రదర్శించాలన్నారు. గ్రామస్థాయి అధికారులతో వాట్సప్ గ్రూప్ తయారు చేయాలని, దాని ద్వారా పంటల బీమాపై ప్రచారం నిర్వహించాలన్నారు. పంటల బీమా అంటే ఏమిటి, దాని వల్ల కలిగే ఉపయోగం, లబ్ధి గురించి రైతులకు అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమన్నారు. అన్ని మండలాల రైతులు, వ్యవసాయ అధికారులతో డివిజన్ స్థాయిలో పంటల బీమాపై వర్క్ షాప్ నిర్వహించాలని ఆదేశించారు. రైతులందరితో పంటల బీమా నమోదు చేయించేలా బీమా కంపెనీలు కార్యచరణ ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు. పంటల బీమాకు సంబంధించి కాల్ సెంటర్ ఏర్పాటుచేసి హెల్ప్ లైన్ నెంబర్ పెట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో ఈ పంట నమోదు జాగ్రత్తగా చేపట్టాలని సూచించారు. వాతావరణ ఆధారిత బీమాకు సంబంధించి మామిడి పంటకు రైతు వాటాగా 1,650 రూపాయలు ఎకరాకు ప్రీమియం చెల్లిస్తే 33 వేల రూపాయల బీమా మొత్తం ఉంటుంది. టమోటా పంటకు 1,600 ఎకరాకు ప్రీమియం చెల్లిస్తే 32 వేల రూపాయలు బీమా ఉంటుంది. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద దిగుబడి ఆధారిత బీమాకు సంబంధించి వేరుశనగ పంటకు 1.5 శాతం చొప్పున రైతు వాటా ఎకరాకు 480 చెల్లిస్తే 32 వేల రూపాయల బీమా లభిస్తుంది. జొన్న పంటకు సంబంధించి రైతు ఎకరాకు 315 రూపాయలు చెల్లిస్తే 21 వేల రూపాయలు, మొక్కజొన్న పంటకు సంబంధించి రైతు ఎకరాకు 525 రూపాయలు చెల్లిస్తే 35 వేలు, వరి పంటకు 630 రూపాయలు చెల్లిస్తే 42 వేలు, శనగల పంటకు ఎకరాకు ప్రీమియం 450 రూపాయలు చెల్లిస్తే 30 వేల రూపాయల బీమా ఉంటుంది. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి. ఈ సందర్భంగా పంటల భీమా చేయండి.. రక్షణ కవచం పొందండి, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరమ్మ, సిపిఓ అశోక్ కుమార్, ఉద్యాన శాఖ డిడి నరసింహారావు, డిపిఎం నాగరాజు నాయుడు, ఎల్డిఎం నర్సింగరావు, ఎన్ఐసి డిఐఓ రవిశంకర్, అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ దాసు, ఫ్యూచర్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ స్టేట్ ప్రెసిడెంట్ ప్రశాంత్, జిల్లా మేనేజర్ నరసింహమూర్తి, డివిజనల్ కోఆర్డినేటర్ షఫీ, ఏవో శంకర్, తదితరులు పాల్గొన్నారు

## ప్రతిఒక్కరికీ ఉపాధి పనులను కల్పిస్తాం

**రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ పనులకు ఎంపిడిఓ భూమిపూజ**

**పామిడి:** ప్రతిఒక్కరికీ ఉపాధి పనులు కల్పిస్తామని ఎంపిడిఓ తేజోష్ణ పేర్కొన్నారు. పామిడి నగరపంచాయతీ నుండి గ్రామపంచాయతీగా రూపుదిద్దుకున్న నేపద్యంలో ఇక్కడ గ్రామీణ

ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభమయ్యాయి. మం డల ప్రజా పరిషత్ కార్యా లయం వద్ద రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ పనులకు బుధవారం ఎం పిడిఓ తేజోష్ణ భూమిపూజ చేశారు. ఈసందర్భం గా ఎంపిడిఓ తేజోష్ణ మాట్లాడుతూ వలసలను నివారించి కూలీలకు ఉపాధి పనులను కల్పించి ఆదుకోవాలన్నదే గ్రామీణ ఉపాధి హామీ పథకం లక్ష్యం అన్నారు. గ్రామపంచాయతీలో ఎవరైనా ఉపాధి పనులకు రావలనుకునే వారు జాబ్ కార్డుకు దరఖాస్తు దరఖాస్తు చేసుకోవాలని జాబ్ కార్డు ఉన్నవారు యాక్టివేషన్ చేయించుకోవాలని సూచించారు. ప్రతిఒక్కరూ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారపార్టీ నాయకులు మాట్లాడుతూ కొన్నేళ్ళ తరువాత పామిడిలో గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభం కావటం శుభపరిణామం అంటూ ఈపథకం అమలు కావటంలో అధికారుల కృషి మరువలేనిదని కొనియాడారు. ఈకార్యక్రమంలో గుత్తి మార్కెటుయార్డు మాజీ చైర్మెన్ కత్రిమల ప్రభాకరచౌదరీ, నగరపంచాయతీ మాజీ చైర్మెన్ గౌసుపీర, మాజీ ఎంపీటీసీ సభ్యులు జింకల సంజీవ, టిడిపి మాజీ కన్వీనర్ బొమ్మా మోహన్, మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, పట్టణ కన్వీనర్ కొట్టం మాలిక్, నాయకులు కరూరు శివశంకర్, మహబూబ్ బాషా, అప్పన్నగారి కుమార్, పట్రా శ్రీనివాసులు, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

### కర్నూలు మార్కెట్ యార్డ్ నుంచి ఉల్లిని దిగుమతి చేసుకొని...

# ప్రత్యేక కౌంటర్లలో ద్వారా అమ్మకాలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

**పుట్టపర్తి :** కర్నూలు మార్కెట్ యార్డ్ నుంచి ఉల్లిని దిగుమతి చేసుకుని జిల్లాలో అన్ని మండలాలలో సివిల్ సప్లై ఆధ్వర్యంలో ప్రత్యేక కౌంటర్ల ద్వారా అమ్మకాలు చేపట్టాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా సివిల్ సప్లై ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల ధరల పర్యవేక్షణ మరియు పరిస్థితి నియంత్రణపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, సంబంధిత శాఖ అధికారులతోసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా సివిల్ సప్లై అధికారి వంశీకృష్ణారెడ్డి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిత్యవసర వస్తువులు ధరలు అకస్మాత్తుగా పెరిగిపోకుండా ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు సివిల్ సప్లై అధికారులు చేపట్టాలని తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థ జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని, సివిల్ సప్లై అనుబంధ రంగాల శాఖలు చురుకగా పనిచేయాలని తెలిపారు. ప్రత్యేక కౌంటర్ ద్వారా తగ్గిన ధరలకు విక్రయించడానికి టోక్/ హెూల్ సేల్ వ్యాపారస్తులు, దిగుమతి దారులు, మిల్లర్లు ప్రాసీసర్లతో సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. ధరల పర్యవేక్షణ కమిటీ ప్రభుత్వ పోర్టల్‌లోకి ప్రవేశించడానికి ధరల పర్యవేక్షణ కమిటీ 22

వస్తువులు రేటు పెరిగినప్పుడు ధరను నిర్ణయించాలని కమిటీ నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.వేరుశెనగ మిల్లుల వెలికితీత వ్యాప్తిని గుర్తించండి. గత 10 సంవత్సరాలుగా ఎన్ని వేరుశెనగ మిల్లులు పనిచేస్తున్నాయి మరియు మూతపడ్డాయి. కారణాలను వివరంగా తెలియజేయండి మరియు ఒక వారంలోపు వివరణాత్మక నివేదికను సమర్పించాలని జిల్లా ఏ. డి. ?? మార్కెటింగ్ శాఖ అధికారిని ఆదేశించారు.బియ్యం, కందిపప్పు, టమాటా, ఉల్లి ధరల నియంత్రణపై చర్చించారు. అనంతరం సివిల్ సప్లై అధికారి మాట్లాడుతూశ్రీ సత్యసాయి జిల్లా అంతటా ఫైన్ రైస్, రెడ్ గ్రామ్ పప్పు %ఉ% ఎడిబుల్ 0ఇల్స్ విక్రయించడానికి అన్ని మండల ప్రధాన కేంద్రాలలో 34 ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది .06 బిగ్ చైన్ రిటైలర్లలో ్న 19 హెూల్‌సేల్ డీలర్ల ప్రాంగణంలో " 32 కౌంటర్లు అమ్మకానికి తెరవబడ్డాయి పామాయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్ మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు విక్రయ చున్నామని తెలిపారు. వారానికి ఒకసారి ధరలు నియంత్రణపై సమావేశాలు నిర్వహించుచున్నామని తెలిపారు. ఉల్లి పంట ఉత్పత్తిలో రోద్దం, చిలమత్తూరు మండలంలో రైతులు ఉత్పత్తి చేసి కర్ణాటక రాష్ట్రానికి రైతు లు ఎగుమతి చేస్తున్నారని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి వివరించారు.ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ ఏడి ఎం ఎల్ ఎన్ మూర్తి, వ్యవసాయ అధికారి సుబ్బారావు, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, రైతు చెన్నకేశవులు, తూనికలు కొలతలు శాఖాధికారులు, ఇతర మిల్లుల యాజమాన్య ప్రతినిధులు, ఇతర ఎన్జీవో, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### సత్యసాయి జయంతికి నాలుగు మండలాల

# పాఠశాలలకు సెలవు

**కొత్తచెరువురూరల్:**

సత్యసాయిబాబా 99వ జయంతి సందర్భంగా ఈనెల 23న సత్యసాయి జిల్లాలోని నాలుగు మండలాలపాఠశాలలకు సెలవు ప్రకటించారు. పుట్టపర్తి కేంద్రానికి ఆనుకొని ఉన్న పుట్టపర్తి, బుక్కపట్నం నల్లమాడ కొత్తచెరువు మండలాలలోని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలకు నవంబర్ 23 న సెలవు ప్రకటిస్తున్నట్లు శ్రీ సత్య సాయి జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణప్ప ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కు సెలవు మంజూరు చేయాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు.

**జిల్లా ఎస్పీ వి. రత్న ఐపీఎస్ ఆదేశాల మేరకు...**

## నేరాల నియంత్రణకు ముమ్మరంగా

# వాహనాల తనిఖీలు

**పుట్టపర్తి :** జిల్లా ఎస్పీసూచనల మేరకు చట్టవిరుద్ధమైన కార్యకలాపాలను నిరోధించడానికి నిరంతరం అప్రమత్తతతో శ్రీ సత్య సాయి జిల్లా పోలీసులు వాహన తనిఖీలు చేస్తున్నారు.

బుధవారం సాయంత్రం జిల్లా వ్యాప్తంగా రోడ్లపైకి వచ్చి పెద్ద వాహనాలతో పాటు, ద్విచక్ర వాహనాలు క్షుణంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన లైసెన్స్ పత్రాలను పరిశీలించి, లేని వాటికి చలానాలు వేశారు.ద్విచక్ర వాహనం నడిపే వారు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పక ధరించాలని సూచించారు.సాయంత్రం గ్రామాలను సందర్శించి సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అక్కడ ఎటువంటి నేరాలు జరుగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ , పట్టణ మండల కేంద్రాలలో నిరంతరం రాత్రివేళలో గస్తీ తిరగడం వంటివి నిరంతరం చేస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించే విధంగా ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేస్తున్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని అధికలోడుతో , అతివేగంగా వెళ్లకూడదని డ్రైవర్లకు సూచించారు.జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకట్టు వేసే విధంగా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.

### వినియోగదారుల సభ్యులు లేకుండా ధరల నియంత్రణ కమిటీ

# ఏర్పాటు చేయడం విచారకరం

**రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్**

**పుట్టపర్తి క్రైమ్ :** రాష్ట్రవ్యాప్తంగా ధరల నియంత్రణ కమిటీలలో వినియోగదారుల సంఘాల సభ్యులను నియమించ కపోవడం విచారకరమని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా విచారం వ్యక్తం చేశారు. నిత్యవసరవస్తువులు, పండ్లు కూరగాయలు తదితర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి.వీటిని నియంత్రించ వలసిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరి స్తున్నారని,ధరల నియంత్రణ కమిటీలలో కేవలం అధికారులను స్టోర్ డీలర్ అసోసియేషన్ వారిని

కమిటీలలో నియమించి,వినియోగదారుల సంఘాల సభ్యులను నియమించక పోవడం వల్ల వినియోగదారులకు ఎటువంటి న్యాయం జరగదని తెలియజేశారు.వినియోగదారుల సంఘాల సభ్యులు జిల్లా వ్యాప్తంగా ఉన్నందున జిల్లాలో వినియోగదారులకు ఇబ్బందులు ఎదురైతే వాటిని అధికారుల దృష్టికి తీసుకురావడానికి వినియోగదారుల సంఘాల సభ్యులు కృషి చేసేవారని,ధరల నియంత్రణ కమిటీ నుండి వారిని తొలగించడం అనేది చాలా బాధాకరమైన విషయం అందువల్ల వినియోగదారులకు ఏదైనా సమస్యలు వచ్చినట్లయితే అధికారుల దృష్టికి తీసుకు వచ్చేందుకు అవకాశం లేకుండా పోయింది అన్నారు. ఫోటో రైటప్ పిటిపి.రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమస్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్.

### తప్పిపోయిన 8 ఏళ్ల బాలికను గంటలోపు అప్పగించిన

# అనంతపురం రూరల్ పోలీసులు

**అనంతపురం :** తెలంగాణ రాష్ట్రం జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన రఫీ, అక్బర్ బీ దంపతులు కుటుంబం సహా అనంతపురం జిల్లా నార్పల మండలం గూగూడుకు రెండ్రోజుల కిందట వచ్చారు. అక్కడ ఓ వేడుకలో పాల్గొని అనంతపురంలోని ఇంద్రజిత్ గుప్తా కాలనీ (మబ్బు కొట్టాల) లో ఉంటున్న బంధువులు ఇంటికి వెళ్లారు. ఈరోజు ఉదయం రఫీ, అక్బర్ బీ కూతురు షేక్ హీనా (8 సం.లు) ఇంట్లో నుండీ చెప్పా పెట్టకుండా వెళ్లిపోయింది. ఈ విషయం

గమనించి తల్లిదండ్రులు అనంతపురం రూరల్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఐ. పి. ఎస్. ఆదేశాలతో అనంతపురం రూరల్ సి.ఐ ఎన్ శేఖర్, ఎస్సై కె.రాంబాబుల ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి చిన్నారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఫిర్యాదు అందిన గంటలోపు ఈ బృందాలు షేక్ హీనా ను స్థానిక లక్ష్మీనగర్ ఉర్దూ స్కూలు వద్ద వెదికి పట్టుకున్నారు. రఫీ, అక్బర్ బీ దంపతులకు అమ్మాయిని సి.ఐ, ఎస్సైలు అప్పగించడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. చిన్నారిని ట్రేస్ చేయడంలో శ్రమించిన సి.ఐ, ఎస్సై ల బృందాలతో పాటు కానిస్టేబుల్ పాండవను జిల్లా ఎస్పీ అభినందించారు.

# రోడ్డు సేఫ్టీ, సైబర్ మోసాలు, మత్తు పదార్థాల కట్టడిలపై దృష్టి పెట్టండి

**జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఐ. పి. ఎస్**

**స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ**

**అనంతపురం :** జిల్లాలో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్, అస్తి సంబంధిత నేరాలు మరియు ఇతర కేసుల నమోదు, చేధనల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించి, సి. డి. ఫైల్స్ క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది జిల్లాలో పెండింగ్ లో ఉన్న గ్రేవ్ %ఉ% నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, పి. ఓ. సి. ఎస్. ఓ.%ఉ% రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, 174 క్రిమ్ పి. సి. కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, పెండింగ్ ఎన్. బి. డబ్ల్యూ ఎస్ ఎన్. డి. పి. ఎస్. కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో ఎస్. పి. సమీక్ష నిర్వహించారు.కేసుల ఛేదింపునకు మరియు పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు మరియు మెళకువలను అధికారులకు దిశా నిర్దేశాలు చేశారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండీ ఇచ్చే ఆదేశాలు, కార్యక్రమాలు తప్పనిసరిగా నిర్వహించాలి. ఆయా పోలీసు అధికారులు గ్రామాల సందర్శన తప్పనిసరిగా చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించాలి. ఇతర ప్రభుత్వ విభాగాలతో కలసి బ్లాక్ స్పాట్స్ సందర్శించి తగు చర్యలు తీసుకోవాలి అని తెలిపారు.హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించండిఅని పేర్కొన్నారు. రాంగ్ రూట్ లో వెళ్లే వాహనాలపై, ఓవర్లోడ్, ట్రిపుల్ రైడ్, హెల్మెట్ లేకుండా మరియు రోడ్డు నిబంధనలు పాటించని వాహనదారులపై ఈ చలాన ద్వారా ఫైన్లు విధించాలని ఆదేశాలు జారీ... ఓపెన్ డ్రింకింగుపై దృష్టి పెట్టాలన్నారు.విజిబుల్ పోలీసింగ్ పెంచాలని...తద్వారా నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలు

సులువవుతాయని సూచించారు మట్కా, పేకాట, గంజాయి, ఇసుక అక్రమ రవాణా, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయాలని... ఫ్యాక్షన్ ప్రభావిత/సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్. పి. స్పష్టం చేశారు. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోకుండా ప్రజల్లో అవగాహన తీసుకురావాలన్నారు . మహిళల భద్రతపై ప్రాధాన్యతగా దృష్టి సారించాలి అని తెలిపారు. ఫాస్ట్ ట్రాక్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి నిందితులకు శిక్ష పడేలా చూడాలని సూచించారు.సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించి, ప్రజా జీవన విధానంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పడం మన భాధ్యత అన్నారు ప్రజలతో మమేకమై వారితో స్నేహభావంతో సహాయకారిగా మెలిగినప్పుడే పోలీసులు పట్ల సదాభిప్రాయం ఏర్పడి విశ్వాసం పెరుగుతుందన్నారు ఈ సమావేశంలో అడిషనల్ యస్.పి. డి.వి.రమణమూర్తి, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, రవిబాబు, రామకృష్ణుడు, మహబూబ్ బాషా, జిల్లాలోని సి.ఐ లు, ఎస్సైలు, తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## 2047 నాటికి సెకిల్ సెల్ ఎనీమియా వ్యాధి
# నిర్మూలన జరిగేలా కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

**అనంతపురం :** 2047 నాటికి సెకిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన జరిగేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. 2047 నాటికి సెకిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన మిషన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం గుత్తి మండలంలోని జక్కల చెరువు గ్రామ ఎస్టీ కాలనీలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సైకిల్ సెల్ ఎనీమియా వ్యాధి పరీక్ష కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రతి అమ్మాయికి రక్త పరీక్ష, సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి పరీక్షలు తరచుగా చేపట్టాలని సూచించారు. 2047 నాటికి సెకిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన భారతదేశ నందు జరిగేలా తమ వంతు కృషి చేయాలని ప్రతి ఒక్కరికి సూచించారు. ఇలాంటి కార్యక్రమాలను తరచుగా వైద్య బృందం అధికారులు ఏర్పాటు చేయాలని, దీనిని ఇంకా వేగవంతంగా పూర్తి చేసి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు కృషి చేయాలని తెలియజేశారు. అనంతపురం జిల్లా నందు షెడ్యూలు తెగలకు సంబంధించిన ప్రజలు 0- 40 ఏళ్ల మధ్య వయసున్న ప్రజలు సుమారుగా 50,500 మంది ఉన్నారని, సెకిల్ సెల్ ఎనీమియా వ్యాధి పరీక్ష సంబంధించి 20,400 కిట్లు ప్రభుత్వం నుండి సప్లై చేయడం జరిగిందని, ఈ నాటికి 9 వేల మందికి పరీక్షలు పూర్తి చేయడం జరిగిందని, సెల్ ఎనీమియా వ్యాధి పరీక్ష చేయించుకున్న వారికి కార్డు ఇవ్వడం జరుగుతుందని, భవిష్యత్తులో దీనికి సంబంధించి ఏదైనా సమస్యలు ఉన్నచో ఆ కార్డు నెంబర్ ద్వారా వారికి చికిత్స అందడం జరుగుతుందని తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునే విధంగా ఈ నెలాఖరి లోపల పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జక్కల చెరువు ఎస్టీ కాలనీలో 38 మందికి జిల్లా కలెక్టర్ సమక్షంలో సెకిల్ సెల్ ఎనీమియా వ్యాధి పరీక్షలు నిర్వహించడం జరిగింది. సెకిల్ సెల్ ఎనీమియా వ్యాధి పరీక్షలు త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు మరింత కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసులు, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, డిఎల్టిఓ విజయలక్ష్మి, హౌసింగ్ పీడీ శైలజ, జిల్లా ఉపాధి కల్పన అధికారి కళ్యాణి, తహసీల్దార్ ఓబులేసు, ఎంపీడీవో ప్రభాకర్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, సిహెచ్ఓలు నాగవేణి, మోనాలిసా, ఏఎన్ఎం సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

## శిశు గృహాన్ని సందర్శించిన ఐసిడిఎస్ పిడి

**పుట్టపర్తి రూరల్:** బాలల హక్కుల వారోత్సవాలు దత్తత మాసం ను పురస్కరించుకొని బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా ప్రాజెక్ట్ ఇన్చార్జి పిడి వరలక్ష్మి పుట్టపర్తి లోని శిశు గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అందులో ఉన్న శిశువులను ఆరోగ్య పరిస్థితి, వారి ఎదుగుదల బాగోగులను శిశు గృహ నిర్వాహకురాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలల హక్కులను హరించకుండా, వారికి మంచి ఆరోగ్యం ఉంటే ఈ పోటీ ప్రపంచంలో నిలదొక్కుకునే శక్తి ఉంటుందని, ఆమె తెలిపారు. శిశు గృహానికి తరలించిన ఇరువురు పిల్లలు ఆరోగ్య పరిస్థితుల పట్ల ఆమె ప్రత్యేక శ్రద్ధ చూపించారు. శిశు గృహంలో పెరుగుతున్న పిల్లలను దత్తత తీసుకొనువారు ఆన్లైన్ ద్వారా గతంలో నమోదు చేసుకుని ఉండాలని సీనియార్టీని బట్టి శిశువులను వారికి దత్తకు ఇస్తామని తెలిపారు. ఈ సందర్భంగా శిశు గృహ మేనేజర్ సునీత తదితరులు ఉన్నారు.

## సిపిఎం మండల కార్యదర్శిగా బ్యాల్ల అంజి

**పుట్టపర్తి రూరల్:** సిపిఎం పుట్టపర్తి మండల కార్యదర్శిగా బ్యాళ్ళ అంజిని నియమించినట్లు రాష్ట్ర ,జిల్లా నాయకుల ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ నెల 17న సిపిఎం కార్మిక కర్షిక భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాంభూపాల్, జిల్లా కార్యదర్శిఇంతియాజ్,జిల్లా కార్యవర్గ సభ్యులు ఈ ఎస్ వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, ఎంపిక చేసినట్లు తెలిపారు. రెండవసారి పుట్టపర్తి మండలం కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు వారు ప్రకటించారు. ఈ సందర్భంగా బ్యాళ్ల అంజి మాట్లాడుతూ మండల కార్యదర్శిగా నన్ను మరోసారి ఎంపిక చేసిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి, కృతజ్ఞతలు తెలుపుతూ రాబోవు రోజుల్లో పుట్టపర్తి మండలంలోని రైతు కూలీలు, కార్మికులు మున్సిపల్ కార్మికులు, స్కీం వర్కర్స్ ,అన్ని వర్గాల ప్రజల కోసం, వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేసి పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉంటానని తెలిపారు. అదేవిధంగా పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను సజావుగా నిర్వర్తిస్తూ వారికి విధేయుడు నై ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి నా ఎంపికకు కృషిచేసిన మండల సిపిఎం నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పుట్టపర్తి లోని కార్మిక కర్షక భవనం నందు పుట్టపర్తి మండల శాఖ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ రాంభూపాల్ గారు జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ గారు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈఎస్ వెంకటేష్ గారు జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ హాజరైనారు ఈ మహాసభలలో పుట్టపర్తి మండలానికి రెండోసారి కామ్రేడ్ బ్యాల అంజి నీ కార్యదర్శిగా ఎన్నుకున్నట్లుతెలిపారు. నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ రాబోయే రోజుల్లో పుట్టపర్తి మండలంలోని రైతు, కార్మిక, మున్సిపల్ వర్కర్స్,స్కీమ్ వర్కర్స్ ,అన్ని వర్గాల ప్రజల కోసం వారి న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు

## ఘనంగా సులేమాన్ ఆరాధనోత్సవము

**దొర్నిపాడు నవంబర్ 20 టుడే పల్లె సాక్షి :** మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో సుమారు వంద సంవత్సరాలక్రితం సులేమాన్ బాబా జీవ సమాధి అయి పరమపదించారు ఈ సందర్భంగా ఆరాధన కార్యక్రమాన్ని గురువారం బాబా భక్తులు శిష్యులు ఘనంగా నిర్వహించారు ఆరాధన సందర్భంగా భక్తు లకు, ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు అనంతరం భజనలు చేస్తూ బాబాను స్మరించుకు న్నారు ఈ సందర్భంగా బాబా శిష్యులు మాట్లాడుతూ సులేమాన్ బాబా యొక్క గొప్పతనాన్ని వారు కొనియాడారు బాబాను దర్శించుకున్న స్మరించుకున్న బావకు పూజలు చేసిన కోటి జన్మల పుణ్యం తో పాటు అనుకున్న పనులు అనుకున్నట్లుగా నెరవేరుతాయి అని వారన్నారు ఈ ఆరాధన కార్యక్రమం ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో నిర్వహిస్తామని వారు తెలిపారు..ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పుట్టపర్తి జిల్లా కేంద్రంలో క్రీడా స్టేడియాన్ని ఏర్పాటు చేయండి

**అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**పుట్టపర్తి :** పుట్టపర్తి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి జిల్లా కేంద్రంలో ఒక అంతర్జాతీయ స్థాయి స్టేడియం ఏర్పాటు చేయాలని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో బుధవారం సత్యసాయి జిల్లా పుట్టపర్తి క్రీడాకారుల సమస్యలపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంలో క్రీడలపై ఎంతో ఆసక్తి ఉన్న ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో క్రీడాకారులకు కొదవలేదు కానీ క్రీడా మైదానము లేక పలువురు క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారనీ తెలిపారు. ఈ ప్రాంతంలో హాకీ , ఫుట్ బాల్ ,వాలీబాల్ , కోకో ,కబడ్డీ ,క్రికెట్ ,టెన్నిస్ తోపాటు వివిధ క్రీడా రంగాల్లో ఎంతోమంది యువతీ యువకులు రాష్ట్ర స్థాయి ,దేశ స్థాయి పోటీలో రాణిస్తున్నారని ఎమ్మెల్యే సభ ద్వారా ప్రభుత్వానికి విన్నవించారు.పుట్టపర్తి జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మంచి క్రీడా స్టేడియాన్ని ఏర్పాటు చేస్తే మరెంతో మంది క్రీడాకారులు తయారు అవుతారని ప్రభుత్వానికి వెల్లడించారు. యువతీ యువకులను వివిధ క్రీడల్లో ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆ దిశగా ప్రభుత్వం ప్రత్యేకంగా ఏమైనా చర్యలు తీసుకొనే అవకాశం ఉందా అని సంబంధిత మంత్రిని అడిగారు.

అదేవిధంగా సాధారణ ప్రభుత్వ పోలీస్ ఉద్యోగ నియమకాల్లోనే కాకుండా ఇతర ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో ప్రభుత్వం క్రీడాకారులకు స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ ప్రకారం వీరికి ఉద్యోగ నియామకాల్లో ఎంత కోటా అమలు చేస్తున్నారో తెలపాలని సభ ద్వారా కోరారు. దేశ రాష్ట్రస్థాయిలో క్రీడ పోటీల్లో రాణించి మెడల్ సాధించిన వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎలాంటి సౌకర్యాలు ,నగదు ప్రోత్సాహాన్ని కల్పిస్తున్నారో వాటి వివరాలను సభ ద్వారా తెలపాలని సంబంధిత మంత్రిని కోరారు. మంచి క్రీడాకారులను తయారు చేయాలంటే వారికి అత్యుత్తమ శిక్షణ ఇవ్వాల్సి ఉంది .ముఖ్యంగా ఇలాంటి శిక్షణ ఇచ్చే శిక్షకులు నేతాజీ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ లో ఒక సంవత్సరం పాటు శిక్షణ పొంది ఉండాలి. అలాంటిది రాష్ట్రంలో పనిచేసే చాలామంది శిక్షణ ఇచ్చే వారు కేవలం 6 వారాలు మాత్రమే శిక్షణ పొంది ఉద్యోగంలో చేరుతున్నారు. సామర్థ్యం కలిగిన ప్రమాణాలతో శిక్షణ తీసుకొని నైపుణ్యం పెంచుకోవాల్సిన అవసరం ఉంది .ఎన్ ఐ ఎస్ ట్రైనింగ్ సెంటర్లో ఇలాంటి వారికి ప్రభుత్వమే అన్ని ఖర్చులూ భరించి అండగా నిలిచి శిక్షణ ఇచ్చే అవకాశాలు ఉన్నాయా అని ఎమ్మెల్యే అడిగారు. అదేవిధంగా రాష్ట్రంలో వివిధ రంగాల్లో 30 సంవత్సరాలుగా క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్న వారిని గుర్తించి అలాంటి వారిని ఈ ప్రభుత్వం ఉద్యోగ క్రమబద్ధీకరణ చేసే అవకాశం ఏమైనా ఉన్నాయా అని సభ ద్వారా ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు.

## చట్టాలపై మహిళలు...
# అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి :జి. శివ ప్రసాద్**

**అనంతపురం :** చట్టాలపై మహిళల్లో చైతన్యం కలిగినప్పుడు ఆత్మస్థైర్యం మరింత పెరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి శివప్ర సాద్ యాదవ్ అన్నారు. బుధవారం ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కాన్ఫరెన్స్ హాలులో మహిళా కమిషన్ జాతీయ న్యాయ సేవ ప్రాధికార సంస్థ సంయుక్తంగా నిర్వహించిన 'విధాన్ సే సమాధాన్' మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు లో ఆయన పాల్గొని ప్రసంగించారు. వివిధ మండలాల్లో కనీసం 60 మందికి తక్కువ కాకుండా మహిళలకు న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు న్యాయమూర్తి పేర్కొన్నారు. జిల్లా న్యాయ సేవల గురించి ఆయన వివరించారు. రిసోర్స్ పర్సన్లుగా హాజరైన న్యాయవాదులు జి పద్మజ, ఎన్. హరికృష్ణ మహిళలకు సంబంధించిన చట్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి నరసింహ, ఎంపీపీ హేమలత, ఎంఈఓ రామాంజనేయులు, డిప్యూటీ తాసిల్దార్ బాలమ్మ, కోఆర్డినేటర్ ఆరోగ్య రెడ్డి పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా హక్కుల సాధన ప చొరవ చూపిన లక్ష్మీదేవి, పోలేశ్వరి, మేరీ సరోజ లను ఆత్మకూరు మండల చాంపియన్లుగా పేర్కొంటూ న్యాయమూర్తి అభినందించారు.

## చలో విజయవాడ హైందవ శంఖారావం..
# బహిరంగ సభకు ఆహ్వానం..

**విశ్వహిందూ పరిషత్ -ఆంధ్ర ప్రదేశ్**

**నల్లమాడ :** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం నల్లమాడ మండలం నల్లమడలోని రామాలయంలో విశ్వహిందూ పరిషత్ మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. విజయవాడలో జనవరి 5వ తారీఖు 2025 జరుగు హైందవ శంఖారావం బహిరంగ సభకు ఆహ్వానం పాంప్లెట్స్ ను నల్లమాడ మండల విశ్వహిందూ కమిటీ సభ్యులు విడుదల చేశారు.మండల కమిటీ ఉద్దేశం తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదం యొక్క పవిత్రతను విషయములో వెలుబడిన సమాచారం ప్రపంచ వ్యాప్తంగా హిందువులను దిగ్భ్రాంతికి ఆందోళనకు గురిచేసిందన్నారు.దేవాలయాలలో హిందువులను నియమించాలని హిందు వులకు మాత్రమే సంపూర్ణ అధికారాలు ఉండాలని వారు పేర్కొన్నారు.ఆలయాలలో హిందు వులు సమర్పించిన కానుకలను హిందూ దేవాలయాలకు నిర్వహించుటకు ఉపయోగించా లని కోరారు, ప్రభుత్వంహిందూ దేవాలయాల ఆదాయాలపై హిందువులు మాత్రమే సర్వహక్కులు కల్పించాలని వారు అన్నారు.దేవాలయాల నిర్వహణలో గౌరవనీయ స్థానాలు హిందువులకు మాత్రమే ఇవ్వాలని ప్రభుత్వ జోక్యం ఉండకూడదని వారన్నారు. హిందూ దేవాలయాలపై దాడులు దోపిడీలు ఆలయాల కబ్జాలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.భారతదేశానికి స్వాతంత్ర పొంది 77 సంవత్సరాలు పూర్తి అయిన దేవాలయాలకు స్వతంత్ర కమిటీ లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్తు మండల అధ్యక్షులు డాక్టర్ బుట్టి నాగభూషణ నాయుడు కమిటీ సభ్యులు అశోక్ కుమార్, బయా రెడ్డి, ఎం రవికుమార్ ,ఎం నరసింహులు ,చిన్న వెంకటరాముడు, వి మహేందర్ నాయక్,అరవింద్ బాబు, మరియు... భక్తులు ఎస్ హనుమంత్ రెడ్డి, గోవింద్ రెడ్డి, రమేష్ బాబు,దామోదర్ రెడ్డి, రామాంజి, నారాయణ, గురుమూర్తి కేశవరెడ్డి, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అనంతపురం జిల్లా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో
# మొదటి స్థానంలో ఉండేందుకు అధికారులు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి, ఐఏఎస్**

**అనంతపురం** రాష్ట్రంలో అనంతపురం జిల్లా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం లో మొదటి స్థానంలో ఉండేందుకు అధికారులకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి, ఐఏఎస్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం లబ్ధిదారుల అవగాహన వారోత్సవాలలో భాగంగా బుధవారం ఉదయం గుంతకల్ నియోజకవర్గం గుత్తి మండలంలోని జక్కల చెరువు గ్రామంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి, ఐఏఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ 2.0 పథకం మండలంలోని ఒక గ్రామంలో ఈ కార్యక్రమాన్ని చేయడానికి ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. ప్రతి ఒక్క కార్యక్రమాన్ని జిల్లాస్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుంటుందని కానీ దీనివల్ల గ్రామస్థాయిలోని ప్రజలకి దాని పట్ల అవగాహన ఉందా లేదా అని ఒక ప్రశ్నగా మారిందని దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి ఒక్క పథకాన్ని చిట్టచివరి గ్రామానికి, లబ్ధిదారునికి అవగాహన కలుగుతుందో అప్పుడు ఆ పథకాన్ని సద్వినియోగం చేసుకోగలుగుతారని అన్నారు. ఈనపత్యంలో జిల్లా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని వివిధ కార్యక్రమాలను జిల్లా కేంద్రంలోనే కాకుండా మారుమూల గ్రామాలలో ఏర్పాటు చేసే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు.అలా నిర్వహించే గ్రామ సభలలో అధికారులు ప్రజాప్రతినిధులు వెళ్లి కూర్చొని మాట్లాడి నేరుగా సమాచారాన్ని తెలియజేయడం వలన ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఫలితాలను సాధించవచ్చని అన్నారు.కేంద్ర ఆవాస్ దివాస్ యోజన పథకం ముఖ్య ఉద్దేశం పేదలకు ఇల్లు కట్టించి ఇవ్వాలని యోచనతో కేంద్ర నిధులు రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తే రాష్ట్ర ప్రభుత్వం నుండి మ్యాచింగ్ గ్రాంట్ ద్వారా జిల్లాలకు అందజేస్తుందని తెలిపారు. దీనిలో ఒక ఇంటికి ఒక లక్ష 20 వేల రూపాయలు ప్రభుత్వం నుండి అందుతుందని అన్నారు. ఇందులో కొంతమందికి ఇంటి స్థలము ఉండి పక్కా గృహాలు లేనివారికి రెవెన్యూ శాఖ వారి ద్వారా పొజిషన్ సర్టిఫికెట్ ఇచ్చి ఇల్లు నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం జరుగుతుందని, ఇంకొకటి భూమిలేని వారికి ఇల్లు కావాలని అర్జీ దారుడు వస్తే అలాంటివారికి రెవెన్యూ శాఖ వారి ద్వారా భూమిని గుర్తించి లేఔట్లను తయారు చేసి ఇళ్లను కట్టించి ఇచ్చే ఏర్పాట్లు చేస్తామని అన్నారు.ఈ పథకం ద్వారా ప్రభుత్వం నుండి 1.20 లక్షల రూపాయలు ఇస్తుందని దీనికి మీరు కొంత వేసుకొని ఇల్లు నిర్మాణం చేసుకోవచ్చని అలా కూడా కాకుండా మొత్తం కూడా మీ వద్ద లేని పక్షంలో పొదుపు సంఘాల ద్వారా 30 వేల రూపాయలు పొదుపు సంఘాల లోని మహిళలకు అప్పుగా రొటేషన్ పద్ధతిలో ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఇలా లక్ష యాభై వేల లో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవచ్చని అన్నారు. సమాజంలో ఒక ఇల్లు నిర్మించుకుంటే గౌరవం,ఆడపిల్లలకు భద్రత, ఆర్థిక భద్రత ఉంటుంది అన్నారు. ప్రభుత్వం ద్వారా నిర్మించే గృహ నిర్మాణాల సముదాయాల సంబంధించి మౌలిక వసతులు కల్పనకు ఉపాధి హామీ పథకం ద్వారా రోడ్లు కాలువలు,ఇంకుడు గుంతలు, మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మరింత ముందుకు తీసుకెళ్లే అవగాహన మరియు సద్వినియోగం కల్పించే దిశగా కృషి చేయాలని హౌసింగ్ పిడిని ఆదేశించారు. అనుమతులు ఇచ్చి ఇంకను పనులు ప్రారంభించని వారిని సంప్రదించి వారికి అవసరం ఉందో లేదో తెలుసుకుని మరొకరికి అవకాశం కల్పించే విధంగా చూసి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలని కోరారు.ఈ పథకం గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లాలో ఏ నిరుపేద కూడా ఇల్లు కావాలని వచ్చేవారికి ఇల్లు కట్టించి లబ్ధి పొందే విధంగా చూడాలని ఆర్డీవో, హౌసింగ్, ఉపాధి హామీఅధికారులకు ఆదేశించారు. అలాగే ఉపాధి హామీ పనులను త్వరితగతిన పూర్తి చేసి బిల్లులను లబ్ధిదారుల అంతే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం జక్కల చెరువు గ్రామంలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకొని ఇళ్లలో నివసిస్తున్న బొలికొండ, సురేష్ బాబు, వీరారెడ్డి ఇళ్లను పరిశీలించి వారితో ఇంతకుముందు ఇలాంటి ఇండ్లలో ఉండేవాడిని, ఏ విధంగా ఉండేవారని , ఇండ్ల నిర్మాణం గురించి ఎవరు తెలియజేశారని, ఇల్లు నిర్మాణంలో ఏవైనా ఇబ్బందులు ప్రభుత్వ అధికారుల నుండి వచ్చాయా,సిమెంటు, ఇసుక తదితర విషయాలను అడిగారు. గతంలో మట్టి ఇండ్లలో, గుడిసెలలో ఉండేవారమని ప్రభుత్వ గృహ నిర్మాణ అధికారులు ఈ పథకం గురించి తెలియజేశారని తద్వారా ఇల్లు నిర్మించుకుని సంతోషంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసులు, హౌసింగ్ పీడీ శైలజ ,జిల్లా ఉపాధి కల్పన అధికారి కళ్యాణి, తాసిల్దార్ ఓబులేసు, ఎంపీడీవో ప్రభాకర్ , హౌసింగ్ ఈ మధుసూదన్ రెడ్డి,హౌసింగ్ ఏఈ సూర్యనారాయణ,ఎంపీపీ విశాలాక్షి, ఎంపీటీసీ నారాయణస్వామి, ప్రజా ప్రతినిధులు నారాయణ,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు
నంద్యాల

# ఏపీ పిటిడి (ఆర్టీసీ) ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలి

## ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నిరసన

**ఎమ్మిగనూరు, నవంబర్,20,టుడే పల్లెసాక్షి :** ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికై ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఏలూరు డిపో వద్ద ఆర్టీసీ ఉద్యోగులు గేట్ మీటింగ్ జరిపి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్బి అనిల్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ సుందరయ్య మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులు విధి నిర్వహణలో అనేక సమస్యలు ఎదుర్కొంటు న్నారని 1/ 2019 సర్కులర్ అమలు చేయకపోవడం వల్ల ఉద్యోగులపై వేధింపులు, పనిష్మెంట్లు, డ్యామేజీ రికవరీలు, పనిభారాలు పెరిగాయని అన్నారు. ఆత్మగౌరవంతో తమ విధులు నిర్వహించలేక అనేకమంది పని ఒత్తిడికి లోనై అనారోగ్యంపాలై అకాలంగా మరణిస్తున్నారని అన్నారు. మరో

వైపు నిత్యవసర వస్తువుల ధరలు, విద్య వైద్యం ఖర్చులు విపరీతంగా పెరుగుతున్న ఆర్టీసీ ఉద్యోగులకు రావాల్సిన జీతభత్యాలు పెంపు అలవెన్సు వంటి ఆర్థిక సమస్యలు పరిష్కారం కావడం లేదని రిటైర్డ్ అవుతున్న రిటైర్డ్ అయిన కార్మికులు సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ వైద్యాన్ని కొనసాగించాలని, ఆర్టీసీ బస్సులు పెంచాలని రిక్రూట్మెంట్లు చేపట్టాలని కారుణ్య నియమా నియామకాలు చేపట్టాలని విద్యుత్ బస్సులను నేరుగా ఆర్టీసీలకే కేటాయించాలని ఉద్యోగులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ జిల్లా కార్యదర్శి గోపి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి టిపిఆర్ దొర,జిల్లా కార్యదర్శి ఎన్. సురేష్ డిపో అధ్యక్ష ,కార్యదర్శులు సిహెచ్ ఆర్ కె వి ప్రసాద్, టీ కే రావు, పి పరమయ్య ,కె.వి వి వి జె వి చారి, జి.వి రావు, బి. సూర్య కళ పి.ప్రభావతి, సిహెచ్ శ్రీనివాసరావు, సూరన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

**గ్రంథాలయ శాఖ అధికారి సంధ్యారాణి.**

**కర్నూల్, విద్యా వార్తలు:టుడే పల్లెసాక్షి,20,** 57 వ జాతీయ గ్రంథాలయం వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వ హించగా ఆశాఖ గ్రంథాల యం ఆధ్వర్యంలో కేశవరెడ్డి స్కూలు నందు గత వారం రోజుల నుంచి ప్రతిరోజు వ్యాసరచన క్రీడల ఆటల పోటీలు నిర్వహించినట్టు గ్రం థాలయ అధికారి సంధ్యారాణి తెలిపారు. ఆసక్తిగా పాల్గొన్న విద్యార్థులకు పోటీలు నిర్వ హించి విజేతలకు బహుమ తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేశవరెడ్డి స్కూలు ఉపాధ్యాయ సిబ్బంది మరియు గ్రంథాలయ అధికారి సంధ్యారాణి పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల లబ్ధికి... ఎన్‌పిసిఐ లింక్ తప్పనిసరి

**పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్**

**హొళగుంద, నవంబర్ 20, పల్లె సాక్షి –** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందే అన్ని సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్ నందు జమ చేయడానికి ప్రతి

ఒక్కరూ తప్పనిసరిగా బ్యాంక్ అకౌంట్ కి ఎన్ పి సి ఐ లింక్ చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్పీసీఐ లింకు లేనిచో ఎటువంటి సంక్షేమ పథకాలు కూడా బ్యాంక్ అకౌంట్ నందు జమ చేయబడవని అన్నారు.కావున 18 సంవత్సరాల వయసు పైబడిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వారి వారి బ్యాంక్ అకౌంట్ కు ఎంపీసీఐ లింకు చేసుకోవాలని సూచించారు.బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్,ఆధార్ కార్డు తీసుకొని సంబంధిత బ్యాంకు అధికారులను కలవాలని సూచించారు. బ్యాంక్ అకౌంట్ లేనివారు మీ దగ్గరలో ఉన్న పోస్ట్ ఆఫీస్ నందు సంప్రదించి, అకౌంట్ ఓపెన్ చేసుకొని కొత్త అకౌంట్ కి ఎన్పీసీఎల్ లింకు చేసుకోవాలని అన్నారు.

## నిరుపయోగంగా సచివాలయ భవనం...

**హొళగుంద, నవంబర్ 20, పల్లె సాక్షి :** హొళ గుంద మండల కేంద్రంలో స్థానిక సినిమా రోడ్డు లో నిర్మించిన సచివాలయం – 2 భవనం నిరుపయోగంగా మారింది. గత వైసిపి ప్రభు త్వం ఒక్కో సచివాలయ భవన నిర్మాణానికి రూ.40 లక్షల రూపాయలు ఖర్చు చేశారు.అయితే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రోజు తప్ప, ఈ సచివాలయం తిరిగి ఇప్పటివరకు తెరుచుకోలేదు. దీంతో సచివాలయం – 2 భవనం నిరుపయోగంగా మారింది. దాదాపు రూ.40 లక్షల రూపాయలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని వినియోగంలోకి తీసుకొని రావాలని స్తానికులు కోరుతున్నారు.

## పొలం పిలుస్తుంది'ఎంతో ఉపయుక్తం

**ఏడిఏ వి.హనుమంతరావు**

**బెల్లంకొండ నవంబర్ 20,పల్లె సాక్షి,** పొలం పిలుస్తుంది కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని సహాయ వ్యవసాయ సంచాలకులు వి.హనుమంతరావు

అన్నారు. మండలంలోని కందిపాడు చంద్రాజుపాలెం గ్రామల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. వరి పొలాలను పరిశీలించి సస్యరక్షణపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తి పంట నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సీసీఐ ద్వారా కొనుగోలు కేంద్రాల్లో అమ్మి కనీసం మద్దతు ధర పొందాలన్నారు. మధ్యస్థ గింజ రూ.7121 క్వింటాలకు పొడవు గింజ రూ.7521 క్వింటాలకు పొందవచ్చు అన్నారు రబీ 2024 వరి పంటకు భీమ ప్రీమియం ఎకరాకు రూ.630 చొప్పున కామన్ సర్వీస్ సెంటర్లలో చెల్లించి పంటల భీమలో డిసెంబర్ 31వ తేదీలోగా నమోదు చేసుకోవాలన్నారు.వరి పంట కోత 15 రోజులు ఉన్నదనగా ఎటువంటి రసాయన మందులు పిచికారి చేయవలసిన అవసరం లేదన్నారు.కందిలో శాఖీయ దశలో ఉన్న పంటకు వేప నూనె ఎకరాకు ఒక లీటర్ చొప్పున పిచికారి చేసుకొని పంట నష్టపరుచు పురుగుల తల్లి రెక్కల పురుగులు పంటపై వాలకుండా గుడ్డు దశల నిర్మూలించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో డి.కృష్ణయ్య వ్యవసాయ సహాయకుడు ప్రసాద్‌రావు ఉద్యాన సహాయకురాలు రజిని గ్రామాల రైతులు పాల్గొన్నారు.

### పైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఉపాధ్యాయున్నీ

## పరామర్శించిన తోటి ఉపాధ్యాయులు

**నీలకంఠ వైద్య ఖర్చులకు గాను రూ,30,వేలు ఆర్థిక సహాయం....**

**అందించిన ఎస్టీయూ నాయకులు**

**ఎమ్మిగనూరు,నవంబర్,20,టుడే పల్లెసాక్షి** బాలికల ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న శ్రీ నాటూరు నీలకంఠ గారికి బ్రెయిన్ లో రక్తనాళాల

సమస్యతో బ్రెయిన్ ఆపరేషన్ కొరకు కర్నూలులోని కామినేని ఆసుపత్రిలో చేరారు.అయితే బుదవారం తోటి ఉపాధ్యా యులు ఆయనను పరామర్శించి ఉపాధ్యాయుల సహకారంతో సేకరించిన విరాళాలు రూ, 3,00,000/– (మూడు లక్షల) రూపాయలు అందజేసిన ఎస్ టి యు నాయకులు ప్రసన్నరాజు,వెంకటేశ్వర్లు తోటి ఉపాధ్యాయునికి ఆరోగ్యం సరిగా లేక ఆసుపత్రిలో చేరిన విషయం తెలుసుకొన్న ఉపాధ్యాయులు ఎస్టియు నాయకుల పిలుపు మేరకు స్వచ్ఛందంగా విరాళాలు అందజేసి ఉపాధ్యాయులు గొప్ప మనసు చాటుకున్నారని వారు తెలియజేశారు.ఈకార్యక్రమంలో ఎస్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోకా రి, జనార్ధన్‌లు, రాష్ట్ర పూర్వ ప్రధానకార్యదర్శి తిమ్మన్న, ఎస్‌టియు నాయకులు మహమ్మద్ షఫీ,బసవరాజు,బాబయ్య,యల్లప్ప, అడివన్న, సిద్ధ లింగమూర్తి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాంకు ఖాతాలను ప్రజలు వినియోగించుకోండి

**పోస్టల్ బ్యాంకు అధికారులు వెల్లడి**

**పెద్దకడబూరు,నవంబర్ 20 టుడేపల్లెసాక్షి :** ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ఖాతా తెరవడం ద్వారా సెంట్రల్ గవర్నమెంట్ మరియు స్టేట్ గవర్నమెంట్ అందించే అన్ని

సంక్షేమ పథకాలు ఉదాహరణకు రైతు భరోసా పీఎం కిసాన్ మరియు ఉపాధి హామీ పథకం అలాగే గ్యాస్సబ్సిడీ పథకాలు ఎటువంటి ఇబ్బంది లేకుండా తొందరగా మీ దగ్గరలోని పోస్ట్ ఆఫీస్ దగ్గరే పొందవచ్చునని బుధవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులో సబ్ పోస్ట్ మాస్టర్ రమేష్,కపటి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ కెవి.వీరారెడ్డి మరియు సిబ్బంది పాల్గొని గ్రామంలోనే పోస్టల్ బ్యాంకు ఖాతాల గురించి అవగాహన కల్పించారు. గ్రామము మరియు మండలంలో ఉన్న ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాంకు ఖాతాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోస్టల్ బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఘర్షణలకు పాల్పడిన వారిని

## అరెస్ట్ చేసిన పోలీసులు

**బద్వేలు, నవంబర్ 20 పల్లె సాక్షి ప్రతినిధి :** బద్వేలు మండలం అబ్బుసాహెబ్ పేట సమీపంలో 2 నెలల క్రితం ఘర్షణలకు పాల్పడిన కృష్ణ , దినేష్ లను బద్వేలు పోలీసులు అరెస్ట్ చేసారు. బద్వేలు అర్బన్ పోలీస్ స్టేషన్ లో బుధవారం సి ఐ

రాజగోపాల్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ బద్వేలు మండలం అబ్బుసాహెబ్ పేట సమీపంలో 2 నెలల క్రితం ఘర్షణలకు పాల్పడిన ఘటనలో గాయపడ్డ వెంకటయ్య అనే వ్యక్తి రిమ్స్ లో చికిత్స పొందుతూ మృతి చెందారు. వెంకటయ్యపై దాడికి పాల్పడ్డ కృష్ణ , దినేష్ లను అరెస్ట్ చేసీనట్లు సి ఐ తెలిపారు. ఇరు కుటుంబాల మధ్య మనస్పర్ధలే ఘర్షణకు కారణమని సిఐ తెలిపారు.

### కూరగాయల మార్కెట్ బయట ట్రాఫిక్ కి

## అంతరాయం కలగకూడదు

**కమీషనర్ .వి వి.నరసింహరెడ్డి సి ఐ రాజగోపాల్**

**బద్వేలు, నవంబర్ 20 పల్లె సాక్షి :** పోరుమామిళ్ళ రోడ్డు నందు గల మార్కెట్ దగ్గర వ్యాపారస్తులు ,తోపుడు బండ్ల వ్యాపారస్తులు రోడ్డుకు అడ్డంగా వ్యాపార కార్యకలాపాలు

సాగించడంతో ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుందనీ మునిసిపల్ కమీషనర్ నరసింహరెడ్డి తెలిపారు.ఈ రోజు మార్కెట్ బయట ప్రాంతాన్ని బద్వేల్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బందితో కలిసి కమీషనర్ సందర్శించారు.ఈ సంద ర్భంగా కమీషనర్ మరియు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ రేపు సాయంత్రం లోపు రోడ్డుకు వైపుకు వచ్చే విధంగా ఆక్రమించిన తాత్కాలిక నిర్మాణాలు వారే స్వచ్ఛందంగా తొలగించుకోవాలని. తొలగించకుంటే పురపాలక సిబ్బంది ద్వారా తొలగించడం జరుగుతుందన్నారు. రైతులు, మార్కెట్ బయట వ్యాపార కార్యకలాపాలు రాత్రి 9:00 దాటిన తరువాత మాత్రమే కొనసాగించాలన్నారు. వ్యాపార కార్యకలాపాలు చేసే చోట గానీ ,పరిసరప్రాంతాలు గానీ అపరిశుభ్రం చేయరాదని కమీషనర్ సూచించారు . ఈ కార్యక్రమంలో కమీషనర్ తో పాటు బద్వేల్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ లు సత్య నారాయణ ,రవికుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లు సీజ్..

**హొళగుంద, నవంబర్ 20, పల్లె సాక్షి :** బుధవారం తెల్లవారుజామున 3.00 గంటల సమయంలో వేదావతి నది నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు హొళగుంద ఎస్సై బాల నరసింహులు తెలిపారు. ఈ ట్రాక్టర్లు ఒకటి మార్లమడికి,రెండు హులేబీడు గ్రామానికి చెందినవి అని ఎస్సై తెలిపారు.

## మిగులు భూములుగా ఉన్న మా భూములకు మోక్షం ఎప్పుడు....?

**ఒకే సర్వేనెంబర్ గల భూమికి డబల్ ఎంట్రీ ఉంటే తొలగించలేరా....?**

**కలెక్టర్ కు ఇచ్చిన వినతి ఏమయ్యింది...?..టిడిపి నాయకుడు ఆలూరు మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ పంపాపతి**

**హొళగుంద, నవంబర్ 20, పల్లె సాక్షి :** హొళగుంద మండలంలోని తమ పేరిట గల పొలాలను రెవెన్యూ అధికారులు తమకు ఇష్టంగా మార్చి 1బి, అడంగల్ లో రాకుండా ఆ భూములకు మిగులు భూములుగా వన్ బి అడంగల్ లు మార్చారని , వాటిపై ఎన్నోసార్లు అధికారులకు విన్నవించిన ఫలితం లేకపోయిందని బాధితులు, ఆలూరు మాజీ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఎస్.పంపాపతి అధికారుల తీరుపై ఆవేదన వ్యక్తపరిచారు. ఈ

సందర్భంగా బుధవారం వారు మీడియాతో మాట్లాడుతూ తమ పొలాలకు సంబంధిం చిన రికార్డులు అన్ని సరిగా ఉన్నా కూడా అధికారులు వారి పొలాలను పట్టా భూముల నుండి మిగులు భూములుగా మార్చటం ఏంటని వారు ప్రశ్నించారు.దీనిపై కర్నూలు కలెక్టరేట్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో వినతులను కూడా ఇచ్చామని, అంతేకాకుండా స్థానిక రెవిన్యూ అధికారులకు సైతం గతంలో ఎన్నోసార్లు విన్నవించిన ఇప్పటిదాకా తమ పట్టా భూములను మిగులు భూములుగానే ఉంచారని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు వారి పట్టా భూములను ఈ విధంగా మిగులు భూములుగా మార్చడం వెనుక రెవిన్యూ అధికారుల తీరు ఏంటో అర్థం కావడం లేదని ఆయన అన్నారు.దీనిపై అధికారులకు ఎన్నోసార్లు విన్నవించిన ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. దీనివల్ల తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆయన మండిపడ్డారు. అసలు అధికారులు తమ పట్టా భూముల విషయంలో తాము ఇచ్చిన వినతులను ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో తమకు తెలియడం లేదని ఆశ్చర్యం వ్యక్తపరుస్తున్నారు. అర్జీలు ఇచ్చిన,కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన తాము ఇచ్చిన వినతులను రెవిన్యూ అధికారులు ఎందుకు మీనమేషాలు లెక్క పెడుతున్నారో తమకు తెలుపాలని వారు విన్నవించుకుంటున్నారు. అంతేకాకుండా ఎన్నో రెవెన్యూ రికార్డులు తారుమారు ఉన్న వాటికి మాత్రం అధికారులు ఆమ్యామ్యాలు తీసుకొని వాటిని రెవెన్యూ రికార్డుల్లో తారుమారు చేస్తున్నారు తప్ప, సంబంధిత అన్నీ పత్రాలు ఉన్న తమ భూములకు మాత్రం ఈ విధంగా తమను కార్యాలయం చుట్టూ తిప్పించటం ఏంటని ఆయన మండిపడ్డారు. ఇలాంటి మిగులు భూముల అంశాలు మండలంలో కోకోల్లలుగా ఉన్నాయని, వాటిని పరిష్కరించే నాథుడే లేడా అని వారు ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ భూములను ఆన్లైన్ నందు తమ పేరిట నమోదు చేయాలని కోరారు. దీనిపై నిర్లక్ష్యం వహిస్తే ఖచ్చితంగా తహసిల్దారు కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా, ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

APTEL 2022 / 16169
టుడే పల్లెసాక్షి
కర్నూలు నంద్యాల

# అఖిలభారత బంజారా సేవా సంఘం అధ్యక్షునికి సన్మానం

## బంజారాల రుణం తీర్చుకుంటా తండాలో పుట్టినందుకు గర్విస్తున్నా... రాష్ట్రమంతా తిరిగి సమస్యలను తెలుసుకొని న్యాయం చేస్తా

**శ్రీ సత్య సాయి టుడే పల్లెసాక్షి నవంబర్,20 :** కదిరి మరియు తనకల్లు మరియు ఓడి చెరువు మండలంలో బంజారాలో లీడర్లు విచ్చేసి అఖిలభారత బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నుకున్న నందుకు ఎస్ ఆంజనేయులు నాయక్ కు సన్మానం చేయడానికి నాయకులు నారాయణ నాయక్ వెంకటేష్ నాయక్ శ్రీరామ్ నాయక్ అంజి నాయక్ బాలాజీ నాయక్ అనిల్ కుమార్ నాయక్ పవన్ నాయక్ రాము నాయక్ సీనా నాయక్ విచ్చేసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా నాగిని నాయిని చెరువు తాండ లో పుట్టడం మా అదృష్టం అంటూ కొనివాడారు బంజారా జాతికి పట్ల జరుగుతున్న సమస్యలు మీద పోరాడుతూ దాదాపు రాష్ట్రంలో 35 లక్షల మంది బంజారా జనాభాలు కలిగి ఉన్నారు మా బంజారా జనాభాకు మా బంజారా జాతికు న్యాయం జరగాలని డిమాండ్ చేస్తూ వాళ్ల అనుభవిస్తున్న కష్టాల మీద అవగాహన కల్పించడం రాజకీయ అవగాహన సమాజంలో ఎలా ఉండాలని భావనతో ముందుకు పోతామని ఈ పదవిని కట్టబెట్టిన బాబురావు చేవాన్ మాజీ మంత్రివర్యులు నేషనల్ ప్రెసిడెంట్ గారికి ధన్యవాదాలు తెలుపుతూ అదేవిధంగా వారితో పాటు ఎస్.కె రామచంద్రనాయక్ గారికి ధన్యవాదాలు తెలుపుతూ ఈ అవకాశం ఇచ్చిన మా జాతిని ఎన్నడూ మరువలేనని ఈ సందర్భంగా మీ అందరిని తెలియజేస్తూ చేస్తున్నాను అంటూ సెలవు తీసుకున్నారు. జై అఖిల భారత బంజారా సేవా సంఘం జై జై అఖిలభారత బంజారా సేవా సంఘం తదితరులు పాల్గొన్నారు

## కాటికాపరుల సమస్యలు
# పరిష్కారించాలని డిమాండ్

**పెద్దకడుబూరు,నవంబర్,20,టుడే పల్లెసాక్షి** పెద్దకడుబూరు మండల పరిధిలోని చిన్న తుంభళం గ్రామంలోఉన్న కాటికాపరుల సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ బుధవారం స్థానిక గ్రామ సచీవాలయం సిబ్బంది కి అదే గ్రామానికి చెందిన మాల ఈరన్న మాలరవి, మాల మూకప్ప, మాలవీరేశ్ లు వినతి పత్రం అందజేశారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో కాటికాపరుల దాదాపు వంద కుటుంబాలకు పైగా ఉన్నాయన్నారు. అయితే వీరికి ప్రభుత్వం నుంచి ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. అలాగే గ్రామంలో కాటికాపరులకు పనిముట్లు ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి కాటికాపరులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## గుండె పోటుతో మృతిచెందిన చంద్రశేఖర్ రెడ్డి కుటుంబాన్ని
# పరామర్శించిన ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డి

**పోరుమామిళ్ల, నవంబర్ 20 పల్లె సాక్షి** పోరుమామిళ్ల మండలం పులివీడు గ్రామపంచాయతీ బొప్పాపురం గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు చిన్నపురెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సోమవారం రాత్రి గుండెపోటుతో మరణించడం జరిగింది. కొన్ని ముందస్తు కార్యక్రమాలు వలన ఆరోజు హాజరు కాలేదు. బుధవారం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి పరామర్శించారు. చంద్రశేఖర్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని తెలిపారు. మీకు అన్ని రకాలుగా పార్టీ పరంగా అండదండలు ఉంటామని ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఎమ్మెల్సీ తో పాటు నియోజకవర్గం బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కారంచేయాలని తహసీల్దార్ ను కోరిన
# టిడిపి నాయకులు

**అట్లూరు, నవంబర్ 20 పల్లె సాక్షి** అట్లూరు తహసీల్దార్ కార్యాలయంలో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ సుబ్బలక్ష్మమ్మను బుధవారం మండల టిడిపి అధ్యక్షులు పాపు దిప్పు మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం%డ% స్వీట్స్ అందజేశారు. ఈ సంధర్భంగా అట్లూరు మండలంలో పరిష్కారం కానీ భూ సమస్యలన్ని పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షులు బోవిల్లా అమర్నాథ్ రెడ్డి, మన్యం మహేశ్వర్ రెడ్డి, బోవిళ్ళ జయ కృష్ణారెడ్డి,యూనిట్ ఇంచార్జ్ అల్లం వెంకటసుబ్బయ్య, పొన్నవోలు సాంబశివారెడ్డి,తప్పెట గంగిరెడ్డి,పరమేశ్ యాదవ్, నల్ల నాగేంద్ర కుమార్, మరియు మండల సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రాలయం నియోజకవర్గ కేంద్రంలో
# 100 పడకల ఆసుపత్రికి వినతి పత్రం అందజేత

### వైద్యశాఖ మంత్రిని కలిసిన మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి

**మంత్రాలయం నవంబర్ 20 టుడే పల్లెసాక్షి :** మంత్రాలయం మంగళగిరి మంత్రి ఛాంబర్ లో ఆరోగ్య కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ని మంత్రాలయం నియోజ వర్గం టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రాలయం నియోజకవర్గంలో "వంద పడకల" ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించాలని వినతి పత్రం అంద జేశారు. అలాగే నాలుగు మండలాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య సంస్థల్లో (PHC) గ్రామీణ ప్రజలకు 24 గంటలు వైద్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వారికి తెలిపారు. అదేవిధంగా హాస్పిటల్ స్టాఫ్ ను పెంచి సరైన మెరుగైన వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య సంస్థలో కొరత ఉన్న మెడిసిన్ ను మరియు వస్తువులను వీలైనంత త్వరగా అందజేయాలని మంత్రి కి ఇంచార్జ్ లెటర్ ద్వారా తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవయువ నాయకులు ఎన్.రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో పడిపూజ..

**వెల్దుర్తి నవంబర్20( పల్లె సాక్షి )** వెల్దుర్తి లోని అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం పడిపూజ కార్యక్రమం జరిగింది. స్వామివారికి అభిషేకం అనంతరం పడి పై ఉత్సవ విగ్రహాన్ని కూర్చోబెట్టి స్వాములు అందరూ కలిసి పడిని వెలిగించి పూజ చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు యార్లపాటి శ్రీధర్ శర్మ తోపాటు అయ్యప్ప స్వామి గురు స్వాములు రామకృష్ణ స్వామి, గోపి స్వామిలు ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమం జరిగింది. అలాగే సాయంత్రం స్వామివారిని గ్రామంలో ఊరేగింపు చేశారు. ఈ ఊరేగింపులో అయ్యప్ప స్వామి మాలధారణ స్వాములందరూ పాల్గొని భజనలు పాడు కుంటూ నృత్యాలు చేసుకుంటూ వెళ్లారు.

## క్రీడా పోటీలలో సత్తా చాటిన
# ఆణిముత్యాలు

**పోరుమామిళ్ల, నవంబర్ 20 పల్లె సాక్షి** కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోనీ హోలీ రోసరి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థు లు తిరుపతి శ్రీనివాస ఇండోర్ స్టేడియంలో అక్టోబర్ 5 6 తేదీల్లో జరిగిన టైక్వాండో పోటీలలో అండర్ 17. ఎస్.కె అబూబకర్.ఎస్.కె సాహిద్ సల్వార్ లు విజయ పథకాన్ని ఎగరవేసి ఎస్.కె అబూ బకర్. ఎస్.కె సాహిద్ సల్వర్ బ్రాంజ్ మెడల్స్ ను సాధించారు. అదేవిధంగా నవంబర్ 8, 9 తేదీలలో విజయనగరం జిల్లా భోగాపురంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించగా అందులో గడిగోట అభిషేక్ పాల్గొని రాష్ట్రస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ఎన్నిక కావడం జరిగింది. ఈ విషయం పోరుమామిళ్ల పట్టణంలో మండల స్థాయి చెకుముకి టెస్టు లో. కే లక్ష్మణ్. నిఖిల్. ఎస్ సిరిల్ పాల్గొని ద్వితీయ బహుమతుని తన సొంతం చేసుకొని అజరామర కీర్తిని ప్రకటించాడు అనడంలో అతిశయోక్తిలేదని పాఠశాల ప్రిన్సిపల్ ఫాదర్ గుడిసెలపల్లి సుధాకర్, వ్యాయామ ఉపాధ్యాయులు గోవర్ధన్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు వారిని ఆనందంతో అభినందించారు.



# ట్రాక్టర్లతో అక్రమటి తరలింపు

**శ్రీ సత్య సాయి నవంబర్ 21,టుడే పల్లెసాక్షి** రంగేపల్లి చెరువు నుండి జెసిపిల సహాయంతో దాక్టర్లతో మన్ను సోమందపల్లి మండల కేంద్రంలో కొత్తగా ఇల్లు నిర్మాణం చేపట్టే వారికి బేస్ మట్టం పూడిక చేయడానికి మన్ను తరలించి ఒక ట్రాక్టర్ 700 తో అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్న టిడిపి పార్టీకి చెందిన కొంతమంది నాయకులు ఈ విషయంపై సోమందపల్లి ఎమ్మార్వో గారిని అడగగా నేను ఎటువంటి పర్మిషన్ ఇవ్వలేదు మా నౌకర్లను పంపించి నిలుపుదల చేస్తానని అన్నారు రోజురోజుకు చెరువులు గుట్టల్లో మన్ను తోలుకొని సొమ్ము చేసుకుంటున్న మట్టి మాఫియా ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెక్కినట్లు చోద్యం చూస్తున్న అధికారులు ఈ మట్టి మాఫియాను నిలుపుదల చేయకపోతే సంబంధిత ప్రభుత్వ ఆఫీసుల వద్ద ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు.

## ఆహార పదార్థాలు తయారుపై విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం

**తుగ్గలి నవంబర్ 20 ( టుడే పల్లె సాక్షి)** మండల కేంద్రమైన తుగ్గలి లోనే కేజీబీవీ కళాశాలలో విద్యార్థినిల కు ఆహార పదార్థాలు తయారుపై అవగాహన కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ షాహీన మాట్లాడుతూ ఆహార సంరక్షణ ఫుడ్ ప్రాసెసింగ్ పై విద్యార్థినిలు అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం బెంగళూరు అయ్యంగార్ బేకరీ ప్రొప్రైటర్ పాండురంగడు విద్యార్థినిలకు సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో టైం సెంట్రల్ ఫర్ లర్నింగ్ లిమిటెడ్ వారి సౌజన్యంతో ఫుడ్ ప్రాసెసింగ్ పై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. బేకరీలో తయారుచేయు పదార్థాలు ను ఎలా చేయాలనే వాటిపై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు .

# వ్యవసాయ కూలీలు వలసలు వెళ్ళవద్దండి

### గ్రామాల లో ఉపాధి హామీ పనులు కల్పిస్తాం.

### డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పక్కిరప్ప

**తుగ్గలి నవంబర్ 20 ( టుడే పల్లె సాక్షి)** మండలంలోని వ్యవసాయ కూలీలు జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు ఎవరు వలసలు వెళ్ళవద్దని, స్థానికంగా మీ గ్రామాల లోనే ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పిస్తామని డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ పకీరప్ప పేర్కొన్నారు. బుధవారం తుగ్గలి లోనే ఉపాధి హామీ పథకం కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ల తో ఉపాధి హామీ పథకం కింద కూలీలకు పనులు కల్పించే అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా ఏపీడి పకీరప్ప మాట్లాడుతూ ఎవరైనా తమ గ్రామాల నుండి వ్యవసాయ కూలీలు జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళితే, సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్ ల పై చర్యలు తీసుకునేందుకు ఉన్నత అధికారులకు నివేదికలు పంపుతానని అన్నారు. కూలీలు కూడా తమకు పనులు కల్పించాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు లేదా గ్రామ సచివాలయం, ఉపాధి హామీ కార్యాలయం లో దరఖాస్తులు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వమోహన్, ఏపీవో హేమ సాగర్,జూనియర్ ఇంజనీర్ ప్రదీప్, టెక్నికల్ అసిస్టెంట్ లు రామకృష్ణ, పరి దప్ప, చంద్రశేఖర్, జయరాముడు, రామాంజనేయులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## డ్రమ్ సీడర్, రైతుల ఇన్సూరెన్సు పై
# రైతులకు అవగాహన సదస్సు

### : ఏంపిఓ రామక్రిష్ణ

**బద్వేలు, నవంబరు 20 పల్లె సాక్షి :** కడప జిల్లా గోపవరం మండలం, రాచాయ పేట రైతు సేవకేంద్రంలో రైతులకు డ్రమ్ సీడర్ తో సాగు చేసే పంటలకు ఏ విదంగా ఇన్సూరెన్సు చేసుకోవాలనే అంశాలపై మండలవ్యవసాయ అధికారి రామకృష్ణయ్య ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు, ఈ పంటనమోదు చేసుకుంటేనే మీకు పంటనమోదు పత్రం ఇవ్వడం జరుగుతుందని, ఈ పంట నమోదు అయితేనే మీకు పంటల భీమా ప్రీమియం చెల్లుంచుకోవాలని, అలాకాని యెడల మీరు పంటల భీమా కట్టినా కూడా ఉపయోగం ఉండదు, అంతే కాకుండా మీరు ఏ పంట వేస్తారో ఆ పంటను మాత్రమే ఈ పంటనమోదు చేసుకోవాలని, పై అధికారులు సూపర్ చెక్ చేసిన తర్వాత మాత్రమే మీకు అన్నివిధాలుగా ఉపయోగాలు ఉంటాయని, ప్రతి పంటకు ఒక ప్రీమియం ఉంటుందని అలాగే వరి పంటకు ఎకరాకు 630/- జొన్న పంటకు 315/- మినుములు 285/- పెసర 270/- నువ్వులు 180/- వేరుశనగ 480/-, ప్రొద్దుతిరుగుడు 300/- (ఎకరాకు) పంటరుణాలు తీసుకున్న రైతులు నేరుగా రుణాన్ని రెన్యూవల్ చేసుకోవడం వల్ల ప్రీమియం చెల్లెస్తారని, పంటరుణాలు లేని రైతులు సిఎస్ సి సెంటర్ ద్వారా ప్రీమియం చెల్లించవచ్చన్నారు.అలాగే డ్రమ్ సీడర్ పద్ధతి లొ వరి నాటుకుంటే పెట్టుబడి తక్కువ ఆదాయం ఎక్కువని, ఎకరాకు 8-12 కేజీ ల విత్తనాన్ని ఉపయోగించాలని, నాటు, కలుపు ఖర్చులు తగ్గించవచ్చని తెలియజేసారు. ఈ కార్యక్రమం లొ వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య, విజయ్, సుబ్బయ్య మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పంట నష్టం జాబితా రైతు భరోసా కేంద్రాలలో ప్రదర్శన

### మండలం వ్యవసాయ అధికారి యం.వరప్రసాద్ వెల్లడి

**పెద్దకడబూరు,నవంబర్ 20 టుడేపల్లెసాక్షి** ఖరీఫ్ 2024 పంటకాలానికి సంబంధించి పంటనష్టం ప్రాథమిక జాబితాను మండలములోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో సామాజిక తనిఖీ కోసం ప్రదర్శించటం జరిగిందని జాబితాను పరిశీలించుకోవాలని మండల వ్యవసాయ అధికారి యం. వరప్రసాద్ బుధవారం విలేకరులకు తెలియజేశారు.మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో ఏర్పాటుచేసిన గ్రామ సభలో పెద్దకడుబురు మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ ఖరీఫ్ 2024 లో పెద్దకడుబూరు మండలమును కరువు మండలంగా ప్రభుత్వం ప్రకటించటం జరిగిందని దానికి అనుగుణంగా వర్షాధారం కింద పండించిన ప్రత్తి,వేరుశనగ, ఆముదం,సజ్జ పంటలను చేరుస్తూ ప్రాథమిక పంట నష్ట జాబితాను తయారుచేసి అన్ని రైతు సేవా కేంద్రాలలో ప్రదర్శించటం జరిగిందని జాబితాను పరిశీలించుకొని ఏవైనా పొరపాట్లు ఉన్నట్లయితే 24.11.2024 లోగా తెలియచేయాలని కోరారు. మండము మొత్తం కలుపుకొని 9560 మంది రైతులు 13,107 ఎకరాలు నష్టపోయినట్లు జాబితాలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది యం.శ్వేత,సి.ఇందు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు నంద్యాల

# రైతుల భూ సమస్యలు తలెత్తిన విషయాలపై శ్రద్ధ పెట్టండి

## రైతుల వినతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి విచారణ చేయిస్తాం : మండల తహసీల్దార్ శ్రీనాథ్

**పెద్దకడబూరు,నవంబర్ 20 (టుడేపల్లెసాక్షి)** గ్రామ సభలకు రైతుల నుంచి వచ్చిన వినతులపై ఆయా గ్రామాల వీఆర్వోలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తహశీల్దార్ శ్రీనాథ్ వీఆర్వోలుకు ఆదేశించారు.బుధవారం మండల కేంద్రమైన పెద్దకడ బూరులోని మండల తహశీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. పెద్దకడబూరు మండలంలోని వివిధ గ్రామాల నుంచి మొత్తం 1500కు పైగా భూ సమస్యల పరిష్కారానికి వినతులు వచ్చాయని రైతులకు సమస్యలు పరిష్కారానికి మీ వంతుగా శ్రద్ధ పెట్టాలని వీఆర్వోలుకు ఆదేశించారు.. అలాగే వీఆర్వోలు తమ గ్రామాలలో వచ్చిన రైతుల భూ సమస్యల అర్జీలపై విచారణ ప్రారంభించాలని మండలంలో వివిధ గ్రామాలలో పనిచేస్తున్న వీఆర్వోలకు తెలిపారు.ఈ మండల తాహసిల్దార్ కార్యాలయం సిబ్బంది, మండల సర్వేర్ లు వీఆర్వోలు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు

**ఆదర్శ పాఠశాలలో 57వ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు వేడుకలు**

**వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు**

**అందించిన లైబ్రరీ అధికారిని ఆశాజ్యోతి**

**పెద్దకడబూరు,నవంబర్ 20,టుడేపల్లెసాక్షి :** శాఖా గ్రంథాలయం పెద్దకడబూరు నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం స్థానిక లైబ్రేరియన్ కె.ఆశ జ్యోతి ఆధ్వర్యం లో స్థానిక ఆదర్శ పాఠశాలలో బుధవారం నిర్వహించడం జరి గిందని తెలిపారు.ఈ కార్యక్ర మంలో భాగంగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యా ర్థినులకు బహుమతి ప్రధానో త్సవం చేయడం జరిగినది. గ్రంథాలయ వారోత్సవా లలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు మల్లికార్జున, రాఘవేంద్ర,ఖజా హుస్సేన్,శ్రీ చంద్ బాషా, వీరెస్,ఖాజా మోహినుద్ధిన్, విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

**దొర్నిపాడు నవంబర్ 20 టుడే పల్లె సాక్షి** మండల కేంద్రమైన దొర్నిపాడుశాఖ గ్రంథాలయం నందు గ్రంథాలయ అధికారిని ఎస్ అఖిలా బేగం ఆధ్వర్యంలో బుధవారం

ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిణి కే ,సావిత్రి EOPRD సులోచన ,మండల విద్యాశాఖ అధికారులైన మనోహర్ రెడ్డి, రామచంద్రయ్య విద్యార్థిని విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు,వివిధ పోటీల్లో పాల్గొనిగెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకుబహుమతులను అందజేశారు.గ్రంథాల అధికారిని మాట్లాడుతూపాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వివిధ కార్యక్రమాలలో పోటీలను నిర్వహించడం జరిగింది. అని ఆమె తెలిపారు ముఖ్య అతిథులుగా వచ్చిన మండల స్థాయి అధికారులను పూలమాలతో సత్కరించమని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

**ఉయ్యాలవాడ, నవంబర్ 20:( టుడే పల్లె సాక్షి)** సమాజ అభివృద్ధిలో గ్రంథాలయాల పాత్ర కీలకమని ఎంఈఓ వీర ప్రతాప్ రెడ్డి అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ

వారోత్సవాల ముగింపు కార్య క్రమం బుధవారం స్థానిక కార్యాలయంలో సంగీతలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లా డుతూ పాఠ్యాంశాలే కాకుండా వివిధ రకాల పుస్తకాలు చదివే అలవాటు విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు. ఇలా చేయడం ద్వారా జ్ఞానం పెంపొంది ంచుకోవచ్చన్నారు. అనంతరం వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన, ఆటల పోటీలు, వివిధ రకాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో మండల ఐక్య సంఘం అధ్యక్షురాలు ఉమామహేశ్వరమ్మ, ప్రధానోపాధ్యాయుడు ఆదామ్, సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారులలో గురకను నిర్లక్ష్యం చేయరాదు

**ఉయ్యాలవాడ, నవంబర్ 20:( టుడే పల్లె సాక్షి)** చిన్నపిల్లల్లో వచ్చే గురకను నిర్లక్ష్యం చేయరాదని, ముక్కు వెనుక భాగంలో ఆడినాయిడ్స్ పరిమాణం పెరిగి అది పనిచేసే

శక్తిని కోల్పోయినప్పుడు ఇన్ఫెక్షన్ సోకి గురక, జలుబు వంటి శ్వాస ఇబ్బందులు కలుగుతాయని వైద్యా ధికారి వెంకటసుబ్బయ్య తెలిపా రు. బుధవారం మండలంలోని అల్లూరు గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ లో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. దగ్గు, జలుబు, జ్వరాలతో బాధపడుతున్న 84 మందికి వైద్య సేవలు చేసి మందులు అందించామన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు నిర్లక్ష్యం వహించకుండా సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలు పొందాలని కోరారు. అనంతరం ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు, చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వెనుక కాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగుల ఇళ్ల వద్దకు వెళ్లి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.

## నేటి నుండి ప్రత్యేక తరగతులు

**ఉయ్యాలవాడ, నవంబర్ 20:(టుడే పల్లె సాక్షి)** పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదేశాల మేరకు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ వీర ప్రతాప్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గురువారం నుండి మండల పరిధిలోని ఐదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్ నందు ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుండి 5 గంటల వరకు సబ్జెక్టుల వారీగా తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు ఒక్కో సబ్జెక్టును ఒక్కో ఉపాధ్యాయుడు తరగతులు నిర్వహిస్తారని వెల్లడించారు.

## సంపూర్ణ స్వచ్ఛతను సాధిద్దాం...!

**ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవ కార్యక్రమంలో- శిఖా శాంసన్**

**బెల్లంకొండ నవంబర్ 20,పల్లె సాక్షి,** క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామ ఒకటవ సచివాలయంలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవ కార్యక్రమం ఆరోగ్య విస్తరణ అధికారి

శిఖా శాంసన్ నిర్వహించారు.ఈ సందర్భంగా శాంసన్ మాట్లాడు తూ పారిశుద్ధ్యం ద్వారా గౌరవము ఆరోగ్యాన్ని పొందటానికి అవకా శం కలుగుతుందన్నారు.పారిశు ధ్యం పట్ల ప్రతి ఒక్కరు అవగా హన కలిగి ఉండాలన్నారు. మరుగుదొడ్ల అవశ్యకతపై సిబ్బందిచే ప్రదర్శన ప్రతిజ్ఞ చేయించారు.మరుగుదొడ్లు వాడదాం-పరిసరాలు పరిరక్షిద్దాం వెయ్యకు చెత్త-చెయ్యకు పాపం అంటూ ర్యాలీ నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా తగినంత పారిశుధ్యం లేకపోవడం వల్ల బిలియన్ల మంది ఎదుర్కొంటున్న సవాళ్లను వెలుగులోకి తేవటానికి ప్రపంచ టాయిలెట్ దినోత్సవం దోహదపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త అనుపమ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ధనరేఖ ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## తాగునీటి కోసం ప్రజలు అవస్థలు

**బెల్లంకొండ నవంబర్ 20,పల్లె సాక్షి,** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల ప్రజలు తాగునీటి కోసం అవస్థలు పడుతున్నారు.మండలంలో పలు గ్రామాల్లో

ఏర్పాటు చేసిన ఇంటింటి కుళాయి పథకం ద్వారా తాగునీరు సరఫరా సక్రమం గా కాకపోవటంతో ఇబ్బం దులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో పూర్తిస్థాయిలో తాగునీరు సరఫరా కావటం లేదు. నిబంధనల మేరకు నీరు ప్రజలకు అందటం లేదు.రోజు మార్చి రోజు అధికారులు త్రాగునీరు అందిస్తున్నారు.నాలుగు రోజుల క్రితం పుష్కలంగా అందిన త్రాగునీరు కనీసం ప్రస్తుతం బిందెడు నీరు కూడా అందే పరిస్థితి లేదంటున్నారు.పలు గ్రామాల్లో పబ్లిక్ కుళాయిలకు బిరడాలు లేక త్రాగునీరు నేల పాలవుతుంది. ఇకనైనా అధికారులు స్పందించి బిరడాలను బిగించి ప్రతిరోజు సురక్షిత త్రాగునీటిని అందించాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డి

**బద్వేలు, నవంబరు20 పల్లె సాక్షి ప్రతినిధి** బద్వేలు మున్సిపాలిటీలోని వెంకటయ్య నగర్ నందు నూతనముగా నిర్మించిన శ్రీ కోదండరామస్వామి ఆలయమున శిఖరధ్వజచర ప్రతిష్ట

పూర్వక కోదండరామ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పాల్గొని స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసంధర్భంగా ఆయనకు వేద పండితులు శాలవా పూలమాలలతో ఆశీర్వదించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మాజీ కూడా చైర్మన్ సింగసాని గురు మోహన్, ప్రముఖ పారిశ్రామిక వేత్త సానపురెడ్డి రాధాకృష్ణారెడ్డి,మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు సుందర్ రామిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు శ్రీరాములు, కేశవరెడ్డి, అనిల్, శ్రీనివాస్ యాదవ్, రమణ, వెంకటసుబ్బయ్య, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినీలకు బహుమతులు ప్రధానం

**ఉపాధ్యాయునికి సన్మానం**

**వెల్దుర్తి నవంబర్20( పల్లె సాక్షి )** వెల్దుర్తి గ్రంథాలయంలో 57వ ముగింపుసందర్భంగా అధికారి కవితా బాయ్ మరియు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సాయిప్రసాద్

ఆధ్వర్యంలో విద్యార్థినీలకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు రాష్ట్రఉత్తమ అవార్డు గ్రహీత హిందీ పండిట్ కాజా బేకు సన్మానం చేశారు. విద్యానికేతన్ హై స్కూల్ సత్య సాయి స్కూల్ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.. వెల్దుర్తి గ్రంథాలయ అధికారిని కవితా బాయ్ ఆమె వెల్దుర్తికి వచ్చి అనేకమైన కార్యక్రమాలు చేస్తుంది అభివృద్ధికి దోహదం చేస్తోంది తన సొంత నిధులతో అనేకమైన కార్యక్రమాలు ఆమె చేపడుతుంది వెల్దుర్తిలో గ్రంథాలయ స్థాయిని పెంచింది ఆమె గ్రంథాలయం కోసం అహర్నిశలు కష్టపడుతుంది. పోయినవారు ఇలా చేసేవారు కాదని ప్రజలు తెలుపుతున్నారు పిల్లలకు పోటీ పరీక్షలు నిర్వహించి వారికి బహుమతులు ప్రధానం చేస్తున్నారు.జాతీయ నాయకులుస్వతంత్ర పోరాట యోధులకు వారి పుట్టినరోజు చేస్తున్నారు కవిత భాయ్ ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ సొసైటీ అధ్యక్షుడు హరి సింహం నాయుడు ఉపాధ్యాయులు రేణుక పరశురాముడు లెక్చరర్ సినీ నటులు దివాన్ వలి సినీ దర్శకుడు రోబో సుధాకర్ మండల అధ్యక్షుడు ఖాదర్ బాషా మరియమ్మ భాగ్యలక్ష్మి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## వేదవతి ప్రాజెక్ట్ కు 500 కోట్లు నిధులు కేటాయించి నిర్మాణం చేపట్టాలి

**ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు 20 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి**

**కరువు, వలసల నుండి ఆలూరు నియోజకవర్గాన్ని కాపాడాలి...రాస్తారోకో కార్యక్రమంలో రాజకీయ పార్టీలు,..ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్..**

**హొళగుంద, నవంబర్ 20, పల్లె సాక్షి** వేదవతి ప్రాజెక్టు కోసం బడ్జెట్ సమావేశాల్లో 500 కోట్లు నిధులు కేటాయించి, వేదావతి నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఆలూరు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద కాంగ్రెస్ పార్టీ, సిపిఎం, సిపిఐ, ఎస్ ఎఫ్ ఐ, డి వై ఎఫ్ ఐ,రైతు సంఘం నాయకులు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆలూరు ఇంఛార్జ్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వేదవతి ప్రాజెక్టును సార్వత్రిక ఎన్నికల హామీలలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని కానీ జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో నియోజకవర్గానికి మొండుచేయి చూపారాని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేదవతి ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం ఆలూరు నియోజకవర్గంలోని రైతులను, ప్రజలను దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్టును పూర్తి చేసి 8 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్లు నిర్మించి రైతులకు సాగునీరు, త్రాగునీరు అందించి, ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు 20 లక్షల

నష్టపరిహారం చెల్లించాలని మరియు దీని పరిధిలోకి ఆస్పరి మండలాన్ని చేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుంబలబీడు లక్ష్మన్న, ఈరన్న, బీయస్పీ నాయకులు రామలింగయ్య, సిపిఎం జిల్లా నాయకులు రాధాకృష్ణ, ఆస్పరి హనుమంతు, హలహర్వి కృష్ణ, హొలగుంద వెంకటేశ్వర్లు, వ్యవసాయ సంఘం నాయకులు బాలకృష్ణ, కెపి నారాయణస్వామి, సిపిఐ తాలుకా అధ్యక్షులు భూపేష్, మునిస్వామి, భాషా, కాంగ్రెస్ పార్టీ హొలగుంద మండల అధ్యక్షులు అమానుల్లా, చిప్పగిరి మండల అధ్యక్షులు దేగులపాడు మంజునాథ్, మ్నెలగవెళ్ళి రామాంజనేయులు, ఎస్సీ సెల్ తాలుకా మాజీ అధ్యక్షులు లింగంపల్లి రామాంజనేయులు, ఈశ్వరయ్య, గూల్యం విజయ్ కుమార్, కరెంటు గోవిందు, చిప్పగిరి వినోద్ కుమార్, ఎమ్మార్పీఎస్ తాలుకా అధ్యక్షులు నాయకులు కత్తి రామాంజనేయులు, పత్తికొండ డివిజన్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గూల్యం యల్లప్ప రైతులు పాల్గొన్నారు.

EDITED&PUBLISHED AND OWNED BY EDITOR:V.LINGAMURTHY. PUBLISHED AT DOOR NO:4/83,BC COLONY, KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, PINCODE:518360.MURTHY OFFSET PRINTERS D.NO:4/83,KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, CONTACT NO:9000367833.RNI,APTEL/2022/82037 E-MAIL ID:pallesakshi2022@gmail.com